Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
రాయలసీమ జిల్లాలు
మంగళవారం | 2 జూలై 2024 | పేజీలు 8

## నూతన పింఛన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందికుంట



**నల్లచెరువు (సూర్య వాస్తవం):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమం సోమవారం కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో వృద్ధాప్య, వికలాంగ, వితంతు పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ మాట్లాడుతూ ముఖ్యమంత్రి

మిగతా 2లో

## పెంచిన ఫించన్లతో లబ్ధిదారుల్లో విరిసిన ఆనందం

**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** పెంచిన ఫించన్లతో లబ్ధిదారుల మోములో ఆనందం వెల్లివిరుస్తోందని ఎమ్మెల్యే వరదరాజురెడ్డి అన్నారు. సోమవారం ఆయన పట్టణంలో ఫించన్ల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తాము అధికారంలోకి రాగానే వృద్ధులకు 4000, వికలాంగులకు 6000, మంచానికి పరిమితమైన వారికి 10,000, డయాలసిస్ పేషంట్లకు 15,000 ఫించన్లు అందిస్తామని తెలిపి అధికారంలోకి రాగానే అమలు చేయడం చంద్రబాబు నిజాయితీకి నిదర్శమనన్నారు. ఈ సందర్భంగా వార్డు సచివాలయ సిబ్బందికి, పారిశుధ్య కార్మికులకు, టిడిపి కార్యకర్తలకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి, టిడిపి నాయకులు ఘంటసాల వెంకటేశ్వర్లు, దుగ్గిరెడ్డి రఘునాథ రెడ్డి, ఆర్.వి.ఎస్.మణ్యం, ప్రసాద్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలను శ్రద్ధతో పరిష్కరించాలి

### -జిల్లా కలెక్టర్ యం. అభిషిక్త్ కిషోర్



**అన్నమయ్య సూర్య వాస్తవం:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ యం. అభిషిక్త్ కిషోర్ అధికారులను ఆదేశించారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, డి ఆర్ ఓ సత్యనారాయణ రావు, ఎస్డీసీ రామసుబ్బయ్య ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా అందే అర్జీలకు నిర్ణీత కాల పరిమితిలోగా నాణ్యమైన పరిష్కారం చూపాలి. జవాబుదారీతనంతో సమస్యలపై సకాలంలో తగు చర్యలు తీసుకోవాలన్నారు. మండల, డివిజన్ స్థాయిలలో స్థానిక సమస్యలపై అధికారులు క్షేత్రస్థాయిలో వాస్తవాలను పరిశీలించి పరిష్కరిస్తే అర్జీదారులు జిల్లా కేంద్రానికి రావలసిన అవసరం ఉండదని ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలి. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులు వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు నందలూరు మండలం నల్లదిమ్మాయ పల్లె ఎస్సీ కాలనీకి చెందిన బుజ్జమ్మ... పేదరాలినైనా తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని, ఎలాంటి జీవనాధారం లేకుండా వితంతువుగా జీవనం సాగిస్తూ ఇబ్బందులు పడుతున్నానని... పేదరాలినైన తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయించాలని కలెక్టరుకు అర్జీ సమర్పించారు. ఓబులవారిపల్లె మండలం

మిగతా 2లో

## అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

### - కలెక్టర్ వి .విజయ్ రామ రాజు

**కడప సూర్య వాస్తవం :** సోమవారం కలెక్టరేట్లోని సమావేశ హాలు నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామ రాజు తోపాటు జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, డిఆర్వో గంగాధర్ గౌడ్, డిఆర్డీఏ ఐసిడిఎస్, పిడి ఆనంద్ నాయక్, శ్రీలక్ష్మి, హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి .విజయ్ రామ రాజు మాట్లాడుతూ... అర్జీలకు అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా నాణ్యమైన పరిష్కారం చూపాలని సూచిస్తూ.. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.





## నేటి నుంచి కొత్త చట్టాలు అమలు

### -దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చిన కొత్త నేర చట్టాలు...

### -మదనపల్లి డీ.ఎస్పీ. ప్రసాద్ రెడ్డి....

వివరాలు 2లో



## దివ్యాంగురాలు కన్నులలో ఆనంద భాష్పాలు...



**రాజంపేట టౌన్ సూర్య వాస్తవం:**సోమవారం ఎన్టీఆర్ పింఛన్ ని పంపిణీ చేయడానికి వెళ్లిన మాజీ స్టేట్ డైరెక్టర్ రోడ్లు భవనాల అభివృద్ధి సంస్థ గండికోట గుల్జార్ భాషతో గత ఐదు సంవత్సరాల నుండి తన బిడ్డ రజియా సుల్తానాకు పింఛన్ ఇవ్వమని కాళ్ళ వేళ్ళ సచివాలయానికి మరియు వాలంటరీల చుట్టూ తిరిగి సమయం వృధా చేసుకున్నాము నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు దివ్యాంగులకు 3000 వేల నుంచి ఏకంగా 6000 ఇవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు... ఈ సందర్భంగా దివ్యాంగురాలు , నారా చంద్రబాబు నాయుడు ని దీవిస్తూ చిరకాలము మీరే ముఖ్యమంత్రిగా ఉండాలని మనసా, వాచ, అల్లాహ్ ను కోరుకుంటున్నానని దీవించారు..జగన్ ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలు పింఛన్ రాలేదని ఆవేదన పడ్డారు ....ఈ సందర్భంగా దివ్యాంగురాలు తల్లితండ్రులు మా ఆయుష్షు కూడా చంద్రబాబు నాయుడు కి ఆయన నాయకత్వానికి మేము ధారపోస్తామని చిరకాలము వారి వెంటే నడుస్తామని అల్లా సాక్షిగా ప్రమాణం చేశారు ..

## అట్టహాసంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమం



**సిద్దవటం సూర్య వాస్తవం:** సిద్దవటం మండలంలో సోమవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరిగినట్లు తహసీల్దార్ మురాషావలి తెలిపారు. మండల పరిధిలోని ఉప్పరపల్లి, సిద్దవటం, మాధవరం గ్రామపంచాయతీలలో పింఛన్ కార్యక్రమాన్ని తహసీల్దార్ ప్రారంభించారు. ఉప్పరపల్లిలో జరిగిన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు పుత్తా బాబు నేతృత్వంలో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి 20 లక్షల చెక్కు అందజేత



**సిద్దవటం సూర్య వాస్తవం:** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి సోమవారం 20 లక్షల చెక్కును అందజేసినట్లు బెటాలియన్ కమాండెంట్ రవిశంకర్ తెలిపారు. 11వ ఏపీఎస్పీ ఆయన మాట్లాడుతూ బెటాలియన్ లో కానిస్టేబుల్ ఎస్. సత్య కుమార్ పీసీ 226 రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగిందన్నారు. ఈ మేరకు కానిస్టేబుల్ భార్య రాజీ కి ఎస్బిఐ జనరల్ పిఏఐ క్లెయిమ్ ద్వారా వచ్చిన రూ. 20 లక్షలు అందజేసినట్లు కమాండెంట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమాండెంట్ నాగేశ్వరప్ప, అసిస్టెంట్ కమాండెంట్లు పివిడీ ప్రసాద్, మురలీ నాయక్, రాజంపేట ఎస్బిఐ రీజనల్ మేనేజర్ విజయ్ వర్ధన్, భాకరాపేట ఎస్బిఐ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన ప్రిన్సిపల్ గా బాధ్యతలు చేపట్టిన ఎస్. ప్రకాష్ రావు

**పోరుమామిళ్ల సూర్య వాస్తవం :** పోరుమామిళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా సగిలి ప్రకాష్ రావు సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. శనివారం డాక్టర్ నరేష్ పదవీ విరమణ పొందడంతో సగిలి ప్రకాష్ రావును ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన పింఛన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కందికుంట

**(మొదటి పేజీ తరువాయి)** నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలో చెప్పిన విధంగా 4000రూపాయల తో పాటు గత మూడు నెలల కాలంలో నెలకు 1000 చొప్పున మొత్తం 7000 రూపాయలను వృద్ధులకు అందజేయడం అటు లబ్ధిదారులలోను ఇటు ప్రజా ప్రతినిధులలోను ఆనందం వ్యక్తమవుతుందన్నారు నారా చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం సస్యశ్యామలంగా సుభిక్షంగా ఉంటుందని దేశంలోనే ఆదర్శప్రాయంగా ఆంధ్ర రాష్ట్రాన్ని తీర్చిదిద్దడంలో చంద్రబాబు అలుపెరగని శ్రామికుడిలా కృషి చేస్తారని ముఖ్యంగా అమరావతిని పూర్తిచేసి దేశంలోనే ఆదర్శ రాజధానిగా తీర్చిదిద్దుతారని కొనియాడారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాజశేఖర్, నాగభూషణం నాయుడు, దాదం శివారెడ్డి, అబ్దుల్ ఖాదర్, తాటిచెర్ల మహబూబ్ సాబ్, లతోపాటు పలువురు నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## నేటి నుంచి కొత్త చట్టాలు అమలు

**-దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చిన కొత్త నేర చట్టాలు...**

**-మదనపల్లి డీ.ఎస్పీ ప్రసాద్ రెడ్డి....**



**మదనపల్లి సూర్య వాస్తవం :** బాధితుడు ఇకపై నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ద్వారా జరిగిన సంఘటనపై ఫిర్యాదు చేయొచ్చు. జీరో ఎఫ్ఐఆర్ ప్రకారం ఎవరైనా పోలీస్ స్టేషన్ పరిధితో సంబంధం లేకుండా ఎక్కడైనా ఫిర్యాదు చేయొచ్చు.అరెస్ట్ అయిన బాధితుడు ఆ విషయాన్ని తన స్నేహితులు, కుటుంబ సభ్యులు, బంధువులకు తన పరిస్థితి తెలియజేసే వీలుంటుంది. దీనివల్ల బాధితుడికి తక్షణసాయం లభించే వీలుంటుంది. అరెస్ట్ వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్‌తోపాటు జిల్లా ప్రధాన కేంద్రాల్లోనూ బహిరంగంగా ప్రదర్శిస్తారు. దీనివల్ల బాధితుల కుటుంబ సభ్యులు, స్నేహితులకు ముఖ్యమైన సమాచారం తెలిసే వీలుంటుంది. హేయమైన నేరాల్లో వీడియోగ్రఫీ తప్పనిసరి. దీనివల్ల దర్యాప్తులో నాణ్యత పెరిగే అవకాశం ఉంది. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల్లో దర్యాప్తు రెండు నెలల్లోనే పూర్తికావాలి. బాధిత మహిళలు, చిన్నారులకు ఉచితంగా ప్రాథమిక చికిత్స, వైద్య చికిత్స అందించాల్సి ఉంటుంది.. సమన్లను ఇకపై నేరుగా వెళ్లి ఇవ్వాల్సిన పనిలేదు. ఆన్‌లైన్‌లో పంపించవచ్చు.మహిళలపై నేరాల విషయంలో బాధితురాలి వాంగ్మూలాన్ని మహిళా మేజిస్ట్రేట్ ఎదుట నమోదు చేయాలి. వారు లేని పక్షంలో మహిళా సిబ్బంది సమక్షంలో పురుష మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచాలి.. బాధితులతోపాటు నిందితులకు కూడా ఎఫ్ఐఆర్ కాపీ నకలును ఉచితంగా అందిస్తారు. పోలీస్ రిపోర్ట్, చార్జిషీట్, స్టేట్‌మెంట్లు, ఇతర డాక్యుమెంట్లను రెండువారాల్లో పొందొచ్చు.. కేసు విచారణలో అనవసర ఆలస్యాన్ని నివారించేందుకు కోర్టులు గరిష్ఠంగా రెండు వాయిదాలు మాత్రమే మంజూరు చేయాలి.. సాక్షుల రక్షణ పథకాన్ని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తప్పనిసరిగా అమలుచేయాలి.. అత్యాచార కేసుల్లో బాధితురాలి వాంగ్మూలాన్ని ఆడియో, వీడియో ద్వారా పోలీసులు నమోదు చేయాలి. మహిళలు, దివ్యాంగులు, దీర్ఘకాల వ్యాధులతో బాధపడుతున్న వారితోపాటు 15 ఏళ్లలోపు పిల్లలు, 60 ఏళ్లకు మించి వయసున్నవారు పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేదు. వారు తాము నివసిస్తున్న చోటే పోలీసుల సాయం పొందొచ్చు.అన్నారు ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను శ్రద్ధతో పరిష్కరించాలి

**(మొదటి పేజీ తరువాయి)**చిన్నఓరంపాడు ఐతరాజుపల్లెకు చెందిన ఎస్ రమణయ్య... దాదాపు 5 సంవత్సరాల నుండి తనకు వృద్యాప పింఛను వచ్చేదని ఇటీవల ఆరోగ్యం క్షమించి దయాలసిస్ చేయించుకోవలసి వచ్చింది.

వృద్ధాప్య పింఛన్ ను దయాలసిస్ పింఛన్ గా మార్చినారు. కానీ రెండు నెలల నుండి నా పింఛన్ ఆగిపోయింది. విచారణ చేసి దయాలసిస్ పింఛను మంజూరు చేయించవలసిందిగా కలెక్టరుకు అర్జీ సమర్పించారు.మదనపల్లె కు చెందిన జి. నరసింహులు మాజీ సైనికుడు అయిన తనకు మండలంలోని బండమీద కమ్మపల్లి గ్రామంలో ఇంటి పట్టాను కేటాయించి ఉన్నారు. కానీ ఆ స్థలాన్ని మరలా ఇతరులకు కేటాయించడం జరిగింది. విచారణ చేసి వాస్తవాలు పరిశీలించి తనకు ఇంటి పట్టా మంజూరు చేయించాలని విన్నవిస్తూ కలెక్టరుకు అర్జీ సమర్పించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం

**ఒంటిమిట్ట సూర్య వాస్తవం:**మండల కేంద్రమైన ఒంటిమిట్టలో సోమవారం పెన్షన్లు పంపిణీ కార్యక్రమం గ్రామంలో నిర్వహించి తదుపరి శ్రీ కోదండ రామస్వామి దేవాలయం వెనుకల ఉన్న తెలుగుదేశం పార్టీ జెండా దిమ్మె వద్ద మండల సీనియర్ టిడిపి నాయకులు చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ హర్షాన్ని వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తదుపరి విలేకరులతో రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య మాట్లాడుతూ చెప్పిన మాట ప్రకారం మేనిఫెస్టోలో వాగ్దానం చేసిన మేరకు ఈరోజు పెన్షనర్లకు ఏప్రిల్ మే జూన్ మూడు మాసాల కలిపి వేయి చొప్పున కలుపుతూ మొత్తంగా 7000 రూపాయలు పెన్షన్లకు అందించడం చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని అన్నారు కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు విధానాలు సరైన మనీ అన్నారు. మహిళా నాయకురాలు ఓబులేని సుబ్బు మాట్లాడుతూ మహిళలు ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ వెంటనే నడవడంతో రాష్ట్రంలో సుస్థిర పాలన ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో మోదుగుల నరసింహులు, పామూరు సుబ్రహ్మణ్యం, అడ్వకేట్ రాందాస్ ఆదినారాయణ, మామిలేశ్వరయ్య మామిళ్ళ రామకృష్ణ, పసుపులేటి వెంకటరమణ, పసుపులేటి మల్లికార్జున, గుర్రంకొండ శ్రీనివాసులు, సయ్యద్ చాంద్ బాషా, బోగ శంకరయ్య, మామిళ్ల శ్రీహరి, బివి రమణ, గుంటి ప్రసాద్, మోదుగుల చిన్న పెంచలయ్య, చెర్లోపల్లి శరత్ కుమార్ రెడ్డి, చిన్న కొత్తపల్లి వెంకటేశ్వర్లు, మహేంద్ర చెంచు గారి పల్లి శ్రీనివాసులు రెడ్డి, మఠం రాజు యాగల, తిరుపాలు, జవాజి, శ్రీనివాసులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.





## వినూత్న రీతిలో ఫించన్లు పంపిణీ

**నార్పల సూర్య వాస్తవం:** మండల పరిధిలోని బొందలవాడ గ్రామంలో పింఛన దారుల ఇంటి వద్దకు వినూత్న రీతిలో బ్యాండ్ మేళంతో వెళ్లి జిల్లా టీడీపీ నాయకులు ఆలం వెంకట నరసానాయుడు పంపిణీ చేశారు. సోమవారం ఈ సందర్భంగా జిల్లా టీడీపీ నాయకులు ఆలం వెంకట నరసానాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎప్పుడు లేని విధంగా ఒక పండగ వాతావరణంగా ఫించన్లు పంపిణీ కార్యక్రమం స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే ఫించన్ దారుని ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేయడం దేశంలోనే ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ప్రశంసించారు. గతంలో మాదిరి విడతల వారీగా కాకుండా పెంచిన ఫించన్ మొత్తాన్ని ఏకకాలంలోనే ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి మన చంద్రబాబు నాయుడు అని అన్నారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి, సంక్షేమానికి మారుపేరు అని అన్నారు. ఫించన్ దారుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామన్నారు. పూర్తి అంగవైకల్యం తో(100/) కూడిన వారికి 15 వేల ఫించన్ దారుల ఇంటి దగ్గరికి వినూత్న రీతితో సన్నాయి వాయిద్యాలు. బ్యాండ్ మేళంతో వెళ్లి ఫించన్ పంపిణీ చేశారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



## మంగంపేట డేంజర్ జోన్ ఆర్ఆర్ 5 పరిధిలో ప్యాకేజీ డబ్బులను విడుదల చేయాలి



రైల్వే కోడూరు/ఓబులవారిపల్లె (సూర్య వాస్తవం)రాజంపేట ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో కి రైల్వే కోడూరు నియోజకవర్గం, ఓబులవారిపల్లి మండలం, మంగంపేట గ్రామపంచాయతీ ఆర్.ఆర్ 5 డేంజర్ జోన్ పరిధిలో నివసిస్తున్న ప్రజలకు పెండింగ్ లో ఉన్న ప్యాకేజీలను తక్షణమే పంపించి ఆ కుటుంబాలను ఆదుకోవాలని సోమవారం ఆర్డీవో కు వినతి పత్రం ద్వారా కామ్రేడ్ పంది గోల మణి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగంపేట పరిధిలో హరిజనవాడ, అరుంధతి వాడ, కాపు పల్లె లో ఇంకా కొంతమంది కి ప్యాకేజీల డబ్బులు రాక నానా ఇబ్బందులు పడుతూ అటు ఓబులవారిపల్లె రెవెన్యూ తాహసిల్దార్ కార్యాలయం చుట్టూ, ఇటు రాజంపేట ఆర్డీవో గారి కార్యాలయం చుట్టూ తిరుగుతూ నానా ఇబ్బందులు పడుతున్నారని పెండింగ్లో ఉన్న ప్యాకేజీలను తక్షణమే ఆ కుటుంబాల వారికి డబ్బులు విడుదల అయ్యేటట్లు చేసి వారిని ఆదుకోవాలని ఆయన మరొకసారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు, రైల్వేకోడూరు నియోజకవర్గ అధ్యక్షులు కామ్రేడ్ రేవూరి శంకరయ్య, వెంకటేశు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## అఖిలేష్ యాదవ్ జన్మదిన వేడుకలు



సిద్దవటం సూర్య వాస్తవం: మండలకేంద్రమైన సిద్దవటం సీ హెచ్సీ ఆసుపత్రిలో సోమవారం సమాజ్ వాదీ పార్టీ జాతీయ అధ్యక్షులు అఖిలేష్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కడప జిల్లా అధ్యక్షులు భవనాశి వెంకటసుబ్బరాయుడు ఆధ్వర్యంలో సమాజ్ వాదీ పార్టీ జాతీయ అధ్యక్షులు అఖిలేష్ యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా పేద రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమాజ్ వాది పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫించన్ల విషయంలో అనవసర విమర్శలు సరికాదు - టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొండారెడ్డి




ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): ఫించన్ల విషయంలో అనవసర విమర్శలు సరికాదని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఎమ్మెల్యే వరదరాజురెడ్డి కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ పాలన పూర్తి స్థాయిలో మొదలవ్వక ముందే విమర్శలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. చంద్రబాబు విజన్, పాలనాదక్షతపై నమ్మకంతో ప్రజలు గెలిపించారని వివరించారు. వృద్దాప్య, వితంతు ఫించన్ల విషయంలో 4000కు పెంచి, ఏప్రిల్ నుంచి బకాయిలు కలిపి జూలై లో 7000 ఇస్తామని చెప్పారని, చెప్పిన విధంగా ఇచ్చారని, వికలాంగులకు 6000 చేస్తామని, మంచానికి పరిమితమైన వారికి 10,000, డయాలసిస్ పేషంట్లకు 15,000 ఇస్తామని మాత్రమే చెప్పారని తెలిపారు. మెగా డీఎస్సీ విషయంలో 5 సంవత్సరాల పాటు ఒక్క జాబ్ వదలని వైసిపి విమర్శించడం సరికాదన్నారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే 16,000 పోస్టులు వదిలారని, భవిష్యత్తులో అన్ని రకాల ఉద్యోగాలు వదులుతారని వివరించారు. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నూతన ప్రభుత్వం ఏర్పాటైన ఆరు నెలల నుంచి సంవత్సరం రోజుల పాటు విమర్శలు చేయనని చెప్పి, ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పాటై నెల రోజులు పూర్తి కాలమునుపే విమర్శలు గుప్పించడం సరికాదన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వం మద్యపాన నిషేధం, సిపిఎస్ రద్దు, కడప స్టీల్ ప్లాంట్ నిర్మించలేదని, అమరావతి రాజధాని నిర్మాణం జరగలేదని గుర్తు చేశారు. నిర్మాణాత్మక విమర్శలు చేయాలని, హుందాగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఘంటసాల వెంకటేశ్వర్లు, కామిశెట్టి బాబు, మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య పాల్గొన్నారు.

## తంబళ్లపల్లెలో భారీ వర్షం జలమయమైన రోడ్లు

తంబళ్లపల్లె సూర్య వాస్తవం : సోమవారం ఉదయం నుంచి ఎండ కాసింది. సాయంత్రం అనూహ్యంగా వాతావరణం మారి ఓ మోస్తరు వర్షం కురుసోంది. రోడ్లు, వీధులు జలమయం అయ్యాయి. చిరు వ్యాపారస్తులు, ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. పలు చోట్ల ఇళ్లలోకి వర్షపు నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. గత పది రోజులుగా తీవ్ర గాలులు, ఉక్కపోతతో ఇబ్బందులు పడ్డ ప్రజలకు వానతో ఉపశమనం కలిగింది. వర్షం కురవడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీ క్షేత్రంశ్రీ వీరభద్ర శివాచార్య స్వామి జీ సిద్దరబెట్ట ఫ్రీడమ్ ఫైటర్ షహీద్ టిప్పు సుల్తాన్ శాంతి సేవా జాతీయ పురస్కారం

హిందూపురం టౌన్ (సూర్య వాస్తవం ) సర్వధర్మ ఆశ్రమము, కల్లూరు గ్రామము, లేపాక్షి మండలం హజరత్ సయ్యద్ మహమ్మద్ యుసుపుల్లాషా కమాల్పాషాఖాద్రి సద్గురువు దివ్య సమాధి దగ్గర పీఠాధిపతి శ్రీ రఫీక్ సాహెబ్ సర్వధర్మ ఆశ్రమము వారి ఆధ్వర్యంలో సర్వమత ఆధ్యాత్మిక సమ్మేళనం ఘనంగా జరిగింది గురువులు శ్రీ క్షేత్రంశ్రీ వీరభద్ర శివాచార్య స్వామి జీ సిద్దరబెట్టశ్రీ అశ్వర్థనారాయణ గొస్వామిజీ శ్రీపాద సాదరేణు (బూడిదగడ్డపల్లి శ్రీ డాక్టర్ ఉమర్ అలిషా శ్రీ విశ్వ విజ్ఞాన విద్యా విజ్ఞానఆధ్యాత్మిక పీఠం తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో అఖిల భారత ఫ్రీడమ్ ఫైటర్ షహీద్ టిప్పు సుల్తాన్ యునై టెడ్ ఫ్రంట్ %ద%ముస్లిం నగారా జాతీయ అధ్యక్షులు కల్లూరు మొహమ్మద్ ఉమర్ ఫారూఖ్ ఖాన్ ఆధ్వర్యంలో అన్నదాత ఏపీ నాగరాజు అధ్యక్షతన శ్రీ క్షేత్రంశ్రీ వీరభద్ర శివాచార్య స్వామి జీ సిద్దరబెట్ట ఫ్రీడమ్ ఫైటర్ షహీద్ టిప్పు సుల్తాన్ శాంతి సేవా జాతీయ పురస్కారం అందజేశారు శ్రీ క్షేత్రంశ్రీ వీరభద్ర శివాచార్య స్వామి జీ సిద్దరబెట్ట వారు శాంతి సామరస్యం సామాజిక సేవ మత సామరస్యం పరమత సహనం సోదర భావం వసుధైక కుటుంబ నిర్మాణం లో సేవలకు నిర్వాహకులు ఫ్రీడమ్ ఫైటర్ షహీద్ టిప్పు సుల్తాన్ శాంతి సేవా జాతీయ పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక వేత్తలు సామాజిక సేవకులు ఉమర్ ఫారూఖ్ ఖాన్ మాట్లాడుతూ ప్రతి మసీదు దేవాలయం చర్చి గురుద్వార బౌద్ధ ఆరామాలను ఉచిత వైద్య శిబిరాలుగా అన్నార్థులకు లంగర్లుగా విద్యాలయాలుగా మారుద్దాం కుల మత వర్గ వర్ణాల అడ్డు గోడల్ని



కూలుద్దాం మతోన్మాదాన్ని విద్వేష వైషమ్యా లను కూకటి వేళ్ళతో పెకలిద్దాం శాంతి సేవ సహనం సౌభ్రాతృత్వం మత సామరస్యం పరమత సహనం సోదరభావం అనే సుగుణాలు పరిమళాలు వెదజల్లే విభిన్న పుష్పాల పూ తోటను సృష్టిద్దాం దేశభక్తి జాతీయసమైక్యత దేశ సుస్థిరత మానవత్వం సమానత్వం అనే ఆచరణాత్మక వసుధైక కుటుంబాన్ని ప్రపంచదేశాలకు తలదన్నే ఒక అఖండ భారతాన్ని నిర్మిద్దాం అని అన్నారు.

ఈ కార్యక్రమం లో పుర ప్రముఖులు సాధు చెట్టి సంఘం అధ్యక్షులు జెఈ. వెంకటస్వామి. ముస్లిం మైనారిటీ డెవలప్ మెంట్ ఉబెదుల్లా హుసేన్.మౌలానా షాబుద్దీన్. సున్నీ జమాత్ అధ్యక్షులు దౌలా. తదితరులు పాల్గొన్నారు.

## అతిసారను నివారిద్దాం.. శుభ్రతను పాటిద్దాం..

### - కుప్పం నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చిన ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్



కుప్పం, సూర్య వాస్తవం: ప్రతి ఒక్కరూ శుభ్రతను పాటిద్దాం... అతి సారా వ్యాధిని నివారిద్దాం అని కుప్పం టిడిపి నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. సోమవారం స్థానిక కొత్తపేటలోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో అతిసార వ్యాధిపై స్థానిక ప్రజలకు, ఆశా వర్కర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రోగాలను నివారించాలంటే శుభ్రంగా ఉండాలన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో దోమలపై దండయాత్ర చేసినప్పుడు అసెంబ్లీ సాక్షిగా బుగ్గన రాజేంద్ర హేళనగా మాట్లాడారని అయితే వైసీపీ ప్రభుత్వంలో ఇలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడంతో ప్రజలు అనారోగ్య పాలయ్యారని గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుచూపుతో అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. కుప్పం మున్సిపాలిటీ అభివృద్ధికి ముఖ్యమంత్రి ఇప్పటికే వంద కోట్లు నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. మన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి అయితే




ఎలాంటి పనులైన ఆగమేఘాలపై జరుగుతుంది అది నా కళ్లతో చూసా... నాలుగు గంటల్లో ఆరు జీవోలు రిలీజ్ చేశారన్నారు. రానున్న ఐదేళ్లలో కుప్పం అభివృద్ధి పరుగులు పడుతుందని 30 ఏళ్లగా జరిగిన అభివృద్ధి ఒకవైపు అయితే రానున్న ఐదేళ్లలో దానికి రెట్టింపు అభివృద్ధి జరుగుతుందన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో మరిన్ని వసతులు కావాలని డాక్టర్ లు కోరగా...దీనిపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి అన్నీ సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ పి.ఎస్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు, మున్సిపల్ అధ్యక్షుడు రాజ్ కుమార్, జనసేన సమన్వయకర్త డాక్టర్ బి.వి నరేష్, బిజెపి సమన్వయకర్త శివశంకర్, కౌన్సిలర్లు దాము, సోమశేఖర్, సురేష్, నేతలు గోపీనాథ్, డాక్టర్ వెంకటేష్, వేలు, శాంతారామ్, ముఖేష్ (అప్పు), దళిత నేత కె.కన్నన్, టిడిపి, జనసేన, బిజెపి నేతలు కార్యకర్తలు, డాక్టర్లు, ఆశా వర్కర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): ఫించన్లు పెంచి అధికారం చేపట్టిన తొలి నెల నుండే అమలు చేసిన ఘనుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్ కొనియాడారు. ఈ సందర్భంగా సోమవారం చంద్రబాబు చిత్రపటానికి పట్టణ నందమూరి యువసేవాసమితి ఆధ్వర్యంలో స్థానిక శ్రీనివాసనగర్ కూడలి నందు ఆనందోత్సాహాల మధ్య క్షీరాభిషేకం చేశారు. 2019లో నేను కూడా పింఛను పెంచుతా అని అబద్ధాలు వల్లించి అధికారంలోకి వచ్చి ఏడాదికి కేవలం ?250 మాత్రమే పెంచి అవ్వతాతలను, అక్కచెల్లెమ్మలను మోసం చేసి, పరదాల మాటున బటన్లు నొక్కుతూ ఐదేళ్ళు రాష్ట్రాన్ని అథోగతి పట్టించిన వైఎస్.జగన్, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని చూసి నేర్చుకోవలసింది ఎంతైనా వుందనీ, ఎన్నికల హామీల్లో భాగంగా వికలాంగులకు, వితంతువులకు, వృద్దులకు యిచ్చిన మాటప్రకారం ఒకేసారి పింఛన్లు పెంచడమే కాకుండా ఒక ముఖ్యమంత్రి స్వయంగా లబ్దిదారుల ఇంటివద్దకే వెళ్ళి పెంచిన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేయడం భారతదేశ చరిత్రలోనే ప్రప్రథమంగా, మాట తప్పని మడమ తిప్పని ముఖ్యమంత్రిగా చరిత్రలోనే నిలిచిపోయే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన పేదింటి పెద్దకొడుకు నారా చంద్రబాబునాయుడు అని వివరించారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంటరీ తెలుగుదేశంపార్టీ మైనారిటీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి టప్పా మహబూబ్ బాషా, నందమూరి యువ సేవా సమితి ఉపాధ్యక్షుడు సిజె. వెంకట సుబ్బయ్య, కడప పార్లమెంటరీ బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పి.ఎస్.సుబ్బరాజు, నందమూరి యువసేవాసమితి కార్యదర్శులు సిజె.సమర, ఎస్.రహంతుల్లా మరియు లబ్దిదారులైన వృద్ధమహిళలు పాల్గొన్నారు.





## శివోహం అన్నప్రసాద సేవా సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాద సేవ

**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** శివోహం అన్నప్రసాద సేవా సంఘం వారి ఆధ్వర్యంలో గంజికుంట శరత్ కుమార్, చైత్రావతి, వారి కుమార్తె గంజికుంట షణ్ముఖ ధ్రితి పుట్టిన రోజు సందర్భంగా సోమవారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా శివోహం అన్నప్రసాద సేవా సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ శివోహం అన్నప్రసాద సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాద సేవను తాము నిర్విరామంగా కొనసాగిస్తున్నామని, గంజికుంట వారి సహకారంతో దాదాపు 800 మందికి అన్న ప్రసాదం అందజేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో శివోహం కమిటీ ఉపాధ్యక్షుడు మురుకూటి సూర్యనారాయణ, సభ్యులు విష్ణు నారాయణ, విజయకుమార్, లింగారెడ్డి, కల్లూరు ప్రభాకర్ రెడ్డి, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పలకల వితరణ



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** స్థానిక రామేశ్వరం పేట లోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం మండల విద్యాశాఖ అధికారి శోభారాణి, మురుకూటి సూర్యనారాయణ రెడ్డి సేవా ట్రస్ట్ ఛైర్మన్ సూర్యనారాయణ రెడ్డి పిల్లలకు పలకలను వితరణ చేశారు. అనంతరం వారిచే పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా శోభారాణి, సూర్య నారాయణ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు బాగా చదివి జీవితంలో రాణించాలని ఆయన కోరుకున్నారు. అలాగే వారు పెరిగి పెద్దయ్యాక దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి తవ్వా సురేష్, ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు విజయ చంద్రహాస్ రెడ్డి, కదిరి నరసింహులు, రామలక్షుమ్మ, విజయలక్ష్మి, నందిని, నరసింహులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టిడిపిని విమర్శించడం తగదు

### - టిడిపి పట్టణాధ్యక్షులు జబీవుల్లా

**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** 1000 రూపాయల ఫించన్ 5 సంవత్సరాలకు పెంచిన వైసిపి, చెప్పిన మాట ప్రకారం తొలి నెలలోనే 1000 రూపాయల ఫించన్ పెంచిన టిడిపి ని విమర్శించడం తగదని టిడిపి పట్టణాధ్యక్షులు జబీవుల్లా అన్నారు. సోమవారం స్థానిక వన్ టౌన్ సమీపంలోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ తనను ఓడించారని, ప్రజలు మోసపోయారని అన్నారని, కానీ వైసిపికి వేయి రూపాయల పెన్షన్ పెంచటానికి 5 సంవత్సరాలు పట్టిందని విమర్శించారు. వాలంటీర్ వ్యవస్థను వైసిపి వారి అవసరాల కోసం వాడుకొని రాజీనామా చేయించుకొని మోసం చేశారని గుర్తు చేశారు. సచివాలయ సిబ్బంధి ప్రస్తుతం పెంచిన ఫించన్ దాదాపు 90 శాతం పెన్షన్ పంపిణీ చేశారని, చెప్పిన మాట ప్రకారం పెంచిన పెన్షన్ ను ముఖ్యమంత్రి బాబు అందించారని వివరించారు. గత 5 సంవత్సరాల పాటు ఒక్కసారి కూడా డీఎస్సీ వదలకుండా ఎన్నికలకు ముందు 6000 పోస్టులు వదిలారని, కానీ చంద్రబాబు అధికారంలోకి రాగానే 16000 పోస్టులు వదిలారని వివరించారు. ఒకటవ తేదీ సందర్భంగా ఎన్నికలలో బాబు ఇచ్చిన పెన్షన్ హామీ నెరవేర్చారని గుర్తు చేశారు. జాతీయ స్థాయిలో బిజెపి తో అవసరం కాబట్టే వారితో పొత్తు పెట్టుకున్నామని, కానీ వైసిపి వారు మాత్రం దొడ్డి దారిలో బిజెపికి మద్దతు తెలిపారని విమర్శించారు. సంవత్సరం వరకు మాట్లాడనని తెలిపిన మాజీ ఎమ్మెల్యే రాచమల్లు, ప్రస్తుతం టిడిపి పార్టీ కి వస్తున్న ఆదరణ ఓర్వలేక అసత్యాలు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు.




# మండల వ్యాప్తంగా జోరుగా పెన్షన్ల పంపిణీ

### - ఇంటింటికి వెళ్లి అవ్వ తాతలను పలకరించి పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

### - ప్రతి అవ్వ తాతల కళ్ళల్లో వెలుగు చూడడమే ప్రభుత్వ ధ్యేయం.. ఎమ్మెల్యే పుత్తాకృష్ణ చైతన్య రెడ్డి



**చెన్నూరు సూర్య వాస్తవం :** అసహాయులకు, అభాగ్యులకు, దివ్యాంగులకు, వివిధ రకాల దీర్ఘకాల వ్యాధులతో బాధపడుతున్న వారందరికి అండదండగా ఉంటూ వారి ఆర్థిక భద్రత భరోసాగా నిలిచేందుకు నాడు మాజిక పెన్షన్లు ప్రవేశపెట్టిన మహనీయులు ఎన్టీఆర్ పేరుపైన రాష్ట్రవ్యాప్తంగా ఒక పండుగ లాగా, ఒక జాతర లాగా అవ్వ తాతల ముఖాలలో చిరునవ్వు చూడడమే లక్ష్యంగా వారికి 4000 రూపాయలతో పాటు, ఏప్రిల్ నుండి జూలై నాటికి 3000 రూపాయలతో కలిపి రూ.7,000 ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇవ్వడం జరిగిందని కమలాపురం శాసనసభ్యులు పుత్త కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు, సోమవారం ఆయన మధ్యాహ్నం చెన్నూరు లోని ఇంటింటికి వెళ్లి అక్కడ ఉన్న దివ్యాంగులకు, అవ్వ తాతలను ఆప్యాయంగా పలకరించి, వారి యోగక్షేమాలు తెలుసుకొని పెన్షన్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సామాజిక పెన్షన్ల విషయంలో అవ్వ తాతలకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారందరికీ కూడా ఒక ఆసరాగా, ఒక బాసటగా నిలిచేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెన్షన్లను మూడువేల నుండి 4 వేల వరకు పెంచి ఇవ్వడం జరుగుతుందన్నారు, రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటకు కట్టుబడి నెలలో ఒకటవ తేదీ తెల్లవారక ముందే సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికి వెళ్లి పెన్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు, గతంలో కూడా వెయ్యి రూపాయలు ఉన్న పెన్షన్ను 2000 రూపాయలకు పెంచిన ఘనత కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేనన్నారు, అంతకుముందు ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డికి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు బాణాసంచ పేలుస్తూ పూలు చల్లుతూ బ్యాండ్ బాజాలతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు, చెన్నూరు తాసిల్దార్ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి మహిళలతో పాలాభిషేకం గావించారు, తదుపరి ఎమ్మెల్యే పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి చెన్నూరు లోని ఇంటింటికి వెళ్లి అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ పెన్షన్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ కల్లూరు విజయభాస్కర్ రెడ్డి,ఇందిరెడ్డిరెడ్డి శివారెడ్డి ,పొట్టి పాటి రాణా ప్రతాపరెడ్డి, గుమ్మల మల్లికార్జునరెడ్డి, బుజ్జి రెడ్డి, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, మాజీ అటవీ శాఖ డైరెక్టర్ శ్రీలక్ష్మి, ముండ్ల శ్రీనివాసులు రెడ్డి, హనుమాన్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, ఆకుల ప్రసాద్ బాబు, లేవాకు శివా రెడ్డి, మైనార్టీ నాయకులు షబ్బీర్, కె సుభాన్ భాష, కరీం, యామాల మణికంఠ , సుబ్రహ్మణ్యం డాక్టర్ పిచ్చయ్య, కల్లూరు ఓబుల్ రెడ్డి, కుందేటి లడ్డు బాబు, శ్రీను, రాంప్రసాద్, సచివాలయ ఉద్యోగులు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెన్షన్లు అంద చేసిన మాజీ ఎమ్మెల్సీ బత్యాల



**రైల్వే కోడూరు (సూర్య వాస్తవం):** రాష్ట్రంలో 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటను కట్టుబడి జూలై నెల నుండే 4 వేల రూపాయలు పెన్షన్ గడిచిన మూడు నెలల కాలానికి పెంచిన 1000 రూపాయలు చొప్పున 3 వేల రూపాయలు కలిపి మొత్తం 7 వేల రూపాయలు 1వ తేదీ సోమవారం రైల్వేకోడూరు మండలం శెట్టిగుంట గ్రామపంచాయతీ లోని జ్యోతికాలనీ,యానాది సెంటర్,హరిజనవాడ., గంగరాజుపోడు గ్రామంలో., వి.పి.ఆర్. కండ్రిగ గ్రామపంచాయతీలో పెద్దరాచపల్లి,తాడేవారిపల్లి,అయ్యవారిపల్లి అరుంధతివాడ., వెంకటరెడ్డిపల్లి గ్రామపంచాయతీలలోని అరుంధతివాడ, అదేవిధంగా రైల్వేకోడూరు పట్టణంలోని ధర్మాపురం ఇంకా పలు గ్రామాల్లో అధికారులు, సర్పంచ్ లు, కూటమి పార్టీ నేతలతో కలసి ఫించన్ ను లబ్ధిదారుల ఇంటికే వెళ్లి లబ్ధిదారులని శాలువా పూలమాలతో సత్కరించి సామాజిక భద్రత ఫించన్ రూ.7 వేల రూపాయలు ,వికలాంగులకు 6 వేల రూపాయలు శాశ్వతంగా బెడ్ మీద ఉండే వారికి 15 వేల రూపాయలు అందజేసిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జీ బత్యాల చంగల్ రాయలు అందజేశారు. కార్యక్రమాన్ని ముందుగా ఉదయం 5:30 గంటలకే రైల్వేకోడూరు మండలం శెట్టిగుంట గ్రామపంచాయతీలోని జ్యోతికాలనీ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి పింఛన్ ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఏర్పడగానే జూన్ 1 తేదీ సోమవారం మాట ఇచ్చిన విధంగా సామాజిక భద్రత ఫించన్ 4 వేల రూపాయలు గడిచిన మూడు నెలలకు 1000 చొప్పున 3 వేల రూపాయలు కలిపి 7 వేల రూపాయలు ఫించన్ అందజేసి వారికి అండగా నిలబడటం చాలా సంతోషంగా ఉందని అలాగే జ్యోతికాలనీ నివాసం ఉంటూ ఫించన్ కు అర్హులైన ఫించన్ రాని వారికి మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఈ నెల నుండి మీకు ఫించన్ వచ్చేవరకు 2 వేల రూపాయలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తానని వారికి హామీ ఇచ్చి భరోసాను కల్పించారు.ఈ సందర్భంగా పలు గ్రామాల్లో బత్యాల చెంగల్ రాయలుని శాలువా గజమాలలతో ఘనంగా సత్కరించి స్వీట్స్ తినిపించి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు అధికారులు, సర్పంచ్ లు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలిక ఆత్మహత్య

**కడప బ్యూరో సూర్య వాస్తవం:** కడప అంగడి వీధికి చెందిన దూదేకుల మహబూబ్ చాంద్ (17) అనే విద్యార్థిని ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఐరన్ టాబ్లెట్లు మింగి ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ శివశంకర్ నాయక్ తెలిపారు. ఆయన కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మృతురాలిది పెద్దమండెం మండలం పెద్దపసుపుల గ్రామం కాగా, అంగడి వీధిలోని తన చిన్నమ్మ వద్ద ఉంటూ కడపలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ చదువుతోందన్నారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందని ఆయన తెలిపారు.

## రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం చంద్రబాబు తోనే సాధ్యం



**నార్పల సూర్య వాస్తవం:** రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం ముఖ్యమంత్రి చంద్రబాబు తోనే సాధ్యమని మండల ఎన్డి ఎ కూటమి నాయకులు తెలిపారు. మండల కేంద్రం మైన నార్పలలోని పలు వార్డులలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలోఅట్టహాసంగా పాల్గొనీ ఫించన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు పింఛన్ల మొత్తాన్ని పెంచారన్నారు.ఒక్కఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి మాట తప్పి విడతల వారిగా పింఛన్ పెంచితే ప్రస్తుత సీఎం చంద్రబాబునాయుడు ఒకేసారి రూ. వెయ్యి రూపాయలు పెంచారన్నారు.ఇచ్చిన హామీని నెరవేర్చడం ఒక్క ఎన్డీఏ కూటమికే దక్కుతుందన్నారు.కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షురాలు ఆకుల అరుణ, తెదేపా సీనియర్ నాయకులు ఆకుల ఆంజనేయులు, మండల నాయకులు ఆకుల విజయ్ కుమార్ (బాబు),సుల్తాన్ పేట మహేష్ నాయుడు,శివ శంకర్ నాయుడు,ప్రసాద్ నాయుడు, వార్డు పింఛన్ దారులు తదితరులు పాల్గొన్నారు.

# బోగస్ పింఛన్లపై చర్యలు : అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు

## – అవినీతి లేకుండా పరిపాలన – ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్



**దువ్వూరు, సూర్య వాస్తవం** : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా పింఛన్లను అందిస్తామని, బోగస్ పింఛన్లపై కఠిన చర్యలు తప్పవని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన దువ్వూరులో పింఛన్లను మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణారెడ్డి, దువ్వూరు టౌన్ టిడిపి అధ్యక్షులు పాపినేని రాంబాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా 4000 రూపాయలు పెంచిన పింఛన్ కు అదనంగా మరో 1000 రూపాయలు ఏప్రిల్, మే, జూన్ నెలలో కలిపి మొత్తం 7000 రూపాయలు పింఛన్అందజేయడంజరిగిందనిఎమ్మెల్యే అన్నారు. ప్రతి సచివాలయం నందు బోగస్ పింఛన్లు ఉన్నాయని వాటిని ఈ నెలలో తొలగించేస్తామని ఆయన తెలిపారు .ఎంపీడీవో, ఆర్డీవోలకు తెలియజేశామని సదరం సర్టిఫికెట్లు నకిలీవి ఉన్నాయని వాటిని పరిశీలించి బోగస్ పింఛన్ తొలగించే కార్యక్రమం చేపడతామన్నారు. అలాగే ఆధార్ కార్డులో చాలామంది వయస్సు మార్చుకున్నారని అటువంటి వారిపై కూడా చర్యలు తప్పవని తెలిపారు. పింఛన్లతో ఇన్ని రోజులు తీసుకున్న డబ్బులు తిరిగి ప్రభుత్వానికి చెల్లించేలా చర్యలు చేపడతామన్నారు .అలాగే సదరం సర్టిఫికెట్లు ఇచ్చిన అధికారులపై కూడా చర్యలు తప్పవని ఎమ్మెల్యే అన్నారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం చెప్పిన విధంగా పింఛన్లు పెంచి దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుగుణ శ్రీ, తహసిల్దార్ ఉమారాణి, మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, దువ్వూరు టౌన్ టిడిపి అధ్యక్షులు పాపినేని రాంబాబు, మైదుకూరు నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు కారపురెడ్డి సంజీవరెడ్డి ,జనసేన నియోజకవర్గ నాయకులు పాశంలక్ష్మీ నరసయ్య, మైనార్టీ నాయకులు తాహర్ హుస్సేన్, టిడిపి నాయకులు తోట పెద్ద గురప్ప, అందే శ్రీనివాసులు,సురేష్ యాదవ్, గంగిరెడ్డి గారి భాస్కర్ రెడ్డి, శెట్టి నాగరాజు యాదవ్, పంచాయతీ కార్యదర్శి గోసుల వీరారెడ్డి, సచివాలయ సిబ్బంది, పెద్దఎత్తున టీడీపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ల పంపిణీ



**రాజంపేట సూర్యవాస్తవం :** రాష్ట్రంలో కొత్తగా ప్రభుత్వం ఏర్పాటైన నేపథ్యంలో ఈనెల 1వ తేదీన సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ద్వారా మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేశామని టిడిపి సీనియర్ నాయకులు సంపతి కృష్ణయ్య యాదవ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని మందరం గ్రామపంచాయతీలో పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులై ఇదివరకు పింఛన్లు పొందుతున్న ప్రతి ఒక్కరికీ పెంచిన మొత్తం నెలకు రూ.4వేల వేలతో పాటుగా సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీ హామీ ప్రకారం ఏప్రిల్ నెల నుండీ పెంచిన మొత్తం నెలకు రూ.1000 ప్రకారం మొత్తం మూడు నెలలకు రూ.3000వేలతో కలిపి వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పింఛన్లను ఇంటి వద్దకు వచ్చి పంపిణీ చేశామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# భీముని' పాత్రకు ప్రాణం పోసిన రాముడు : ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి



**మైదుకూరు సూర్య వాస్తవం :** వైయస్సార్ జిల్లా రంగస్థల కళాకారులలో తిరుపతి వెంకట కవుల పాండవోద్యోగం నాటకంలో భీముని పాత్రకు జల్ల శ్రీరాములు( బంకు రాముడు) ప్రాణం పోశారని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. జూన్ 20వతేదీశ్రీరాములు పరమపదించిన సందర్భంగా కడప రాజీవ్ కల్చరల్ క్లబ్బులో వైయస్సార్ జిల్లా రచయితల సంఘం వారు, రాజీవ్ కల్చరల్ క్లబ్ వారు, శ్రీరాములు కుటుంబ సభ్యులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ శ్రీరాములు అనేకమార్లు తన నటన వైభవం తో భీముని పాత్రను పోషించి ప్రేక్షకుల ఆదరణ పొందారన్నారు. మందలపర్తి మురళి మాట్లాడుతూ కడప రాజీవ్ కల్చరల్ క్లబ్బుకు పది సంవత్సరాలు అధ్యక్షుడిగా ఉండి సేవలందించారన్నారు.జీవకళ సత్యనారాయణ ప్రసంగిస్తూ భీముని పాత్రనే కాకుండా ఆయన దుర్యోధనుడు అర్జునుడు మొదలైన పాత్రలను కూడాచక్కగా పోషించారని అన్నారు.బ్యాంకు గంగయ్య మాట్లాడుతూ శ్రీరాములు వేమన నాటకం లో కోయ దొర పాత్రను సమర్థవంతంగా పోషించి ప్రశంసలు అందుకున్నారన్నారు. వలసిగాండ్ల సుధాకర్ ప్రసంగిస్తూ బాలనాగమ్మ నాటకంలో మాయల ఫకీరు పాత్రను పోషించడంలో ఆయనకు ఆయనే సాటి అనిపించుకున్నారన్నారు. కార్యక్రమంలో కవి డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి,హార్మోనిస్టు వెంకట సుబ్బయ్య, భూమి రెడ్డిస్వరూప రాణి, తక్కోలు సుబ్బన్న, బాల ఓబయ్య,శ్రీరాములు తమ్ముడు సంటెన్న, కుమారులు చెన్నయ్య,రఘు, హరి, మనుమలు,మనువరాళ్లుపాల్గొన్నారు.

# జిల్లా స్విమ్మింగ్ జట్టు ఎంపిక



**కడప బ్యూరో సూర్యవాస్తవం :** కడప నగరంలోని వైఎస్ఆర్ క్రీడాపాఠశాలలో ఆదివారం జిల్లాస్థాయి స్విమ్మింగ్ జట్టు ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికలను స్విమ్మింగ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎస్.రాజశేఖర్ ప్రారంభించారు. సబ్ జూనియర్, జూనియర్ విభాగాల్లో ఎంపికలు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా జట్టుకు ఎంపికయ్యే క్రీడాకారులు జూలై 13, 14 తేదీల్లో కర్నూలు జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని ఆయన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# చాపాడు వైద్యులకు సన్మానం



**మైదుకూరు సూర్యవాస్తవం :** మైదుకూరు నియోజకవర్గంలోని చాపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులుగా పని చేస్తున్న డాక్టర్ జి. రాజేష్ కుమార్, డాక్టర్ బి. శ్రీవాణిను జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా చాపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్లకు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేసి గొప్పగా పూల మాలలతో, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మండల ఆరోగ్య విస్తరణ అధికారి యం. రాఘవయ్య మాట్లాడుతూ డాక్టర్లు దేవునితో సమానమని, అమ్మ కడుపులో ఉన్నప్పుడు ప్రాణం పోసేవాడు దేవుడు అయితే ఆ ప్రాణం పోకుండా పునర్జన్మ ను ప్రసాధించేవారే డాక్టర్లు అని, కనిపించని ఆ దేవుడు ఊపిరి పోస్తే కనిపించేఈదేవుళ్ళు మనకు పునర్జన్మ కలిగిస్తారని, వైద్యులే అసలైన దేవుళ్ళని రాఘవయ్య కొనియాడారు. సొంత వారే చేయి అందించని వెళ అన్నితామేఅయివారిప్రాణాలనుసైతం లెక్కచేయకుండా మన కోసం అహర్నిశలు శ్రమిస్తున్న వైద్యులం దరికి శుభాభినందనలు అని రాఘవయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్స్ బాబురెడ్డి, సరస్వతీ, ఫార్మసీ అధికారి సుభాషిణి, ల్యాబ్ టెక్నీషియన్ పద్మావతీ, యుడిసి లోకేష్, స్టాఫ్ నర్స్ సావిత్రి, సిబ్బంది నరేష్, కళావతిలు.జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని నక్కలదిన్నె, చాపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల డాక్టర్లు కు వైద్య సిబ్బంది కృతజ్ఞతలు, అలాగే హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ

**రాజంపేట సూర్యవాస్తవం :** రాజంపేటలోని కూచి వారిపల్లి గ్రామ పంచాయతీ పరలోని వైబియన్ పల్లి రాజీవ్ నగర్ రజకుల కాలనీలో సామాజిక పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుకుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ ఎన్నికల వాగ్దానంలో భాగంగా అవతాతలకు 3000 నుంచి 4000 పెన్షన్ పెంచి ఇస్తామన్న వాగ్దానంలో భాగంగా గత మూడు నెలలకు 3000 ఈనెల 4000 కలిపి మొత్తం 7000 రూపాయలు పెన్షన్లు అవాతాతలకు ఇవ్వడం జరిగిందని ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందని వారన్నారు రాష్ట్రంలో ప్రభుత్వంపై అదనంగా 819 కోట్ల భారం పడుతుందని ఆయన కూడా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పంపిణీ చేయడం జరిగిందని వారన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ ఉప సర్పంచ్ మల్లికార్జున నాయుడు టిడిపి నాయకులు ముల్లగురి సుబ్రహ్మణ్యం నాయుడు బాసినేని వెంకటేశ్వర నాయుడు ఎంపీటీసీ కేశవులు పథకమురి తారక్ బాసినేని రెడ్డయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు



# సమయపాలన పాటించని అధికారులు

## – 11.30 అయిన విధులకు హాజరుకాని సబ్ రిజిస్టర్

**పత్తికొండ ( సూర్యవాస్తవం) :** అధికారులు సమయానికి విధులకు రావాల్సి ఉన్నప్పటికీ ఇష్టానుసారంగా హాజరవుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పత్తికొండలోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్ అధికారి 11:30 వరకు కూడా విధులకు హాజరు కాకపోవడంతో అయన ఖాళీ సీటు దర్శనమిచ్చాయి.రిజిస్టర్ పనుల నిమిత్తం వచ్చిన పలు గ్రామాల ప్రజలు చేసేదేమీ లేక ఎప్పుడు వస్తారో అంటూ ఎదురు చూస్తూ కూర్చున్నారు. ముఖ్య అధికారే సమయానికి రాకుండా ఇష్టానుసారంగా హాజరు కాకపోవడం పట్ల యథా రాజా తథా ప్రజా అనే విధంగా తయారయింది. జిల్లా ఉన్నతాధకారులు పత్తికొండ లోనీ ప్రభుత్వా కార్యాలయాలకు వచ్చి పరిశీలిస్తే అధికారులకు కుర్చీలన్నీ ఖాళీగానే దర్శనం ఇస్తాయనిఅంటున్నారు స్తానిక ప్రజలు. ఇప్పటికైనా అయ్యా శాఖల జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ కార్యాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు...



## ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం



**మైదుకూరు సూర్య వాస్తవం :** తెలుగుదేశం పార్టీ అధినేత ఆంద్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు మైదుకూరు నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఏ పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు22 వార్డు వీణావిజయ రామరాజు కాలనీ లో ఎన్టీఆర్ భరోసా పించను పంపిణీ కార్యక్రమం లో టీడీపీ నాయకులు యల్లుగాళ్ళ బాలాజీ సామాజిక పెన్షన్ లబ్దిదారుల ఇళ్ళవద్దే వృద్దులకు,వితంతువులకు 7000 పెన్షన్ (నెలవారీ పెన్షన్ 4000 ం ఏప్రిల్, మే,జూన్ నెలల బకాయి 3000) వికలాంగులకు 6000/- అందిస్తామనే ఎన్నికల హామీ మేరకు పించను పంపిణీ ఈ కార్యక్రమంసచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## సామాజిక పెన్షన్ లబ్దిదారుల ఇళ్ళవద్దే వృద్దులకు,వితంతువులకు పెన్షన్ పంపిణీ

### టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి రాకెట్ రఫీ



**మైదుకూరు సూర్య వాస్తవం :** తెలుగుదేశం పార్టీ అధినేత ఆంద్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు మైదుకూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు 6వవార్డ లో ఎన్టీఆర్ భరోసా పించను పంపిణీ కార్యక్రమం లో టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి రాకెట్ రఫీ ఆధ్వర్యంలో సామాజిక పెన్షన్ లబ్దిదారుల ఇళ్ళవద్దే వృద్దులకు,వితంతువులకు 7000 పెన్షన్ (నెలవారీ పెన్షన్ 4000 ం ఏప్రిల్, మే,జూన్ నెలల బకాయి 3000) వికలాంగులకు 6000/- అందిస్తామనే ఎన్నికల హామీ మేరకు పించను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుయువత పట్టణ అధ్యక్షులు ముడియం ప్రసాద్, హైదర్,షరీఫ్ ,కలీల్,రామారావు, రెహమాన్, జాఫర్, కరిముల్లా, షఫీ,షబ్బీర్ గంగూలి నాయకులు పాల్గొన్నారు.

## ఇచ్చినమాటను నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు నాయుడు

### టిడిపి అధికార ప్రతినిధి పి.ముని శేఖర్ రెడ్డి

**మైదుకూరు సూర్యవాస్తవం :** ఎన్డీఏ కూటమి తరఫున ఎన్నికల ప్రచారంలో భాగంగాతెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అవ్వ , తాతలకు ఇచ్చే పెన్షన్ 4000 వేల రూపాయలకు పెంచుతానని ఏప్రిల్ , మే , జూన్ నెల 3వేల రూపాయలతో కలిపి జూలై ఒకటో తేదీన ప్రతి ఇంటికి వెళ్లి సచివాలయ సిబ్బంది 7 వేల రూపాయలు పెన్షన్ ఇస్తారని హామీ ఇచ్చి ఇచ్చినమాటను నిలబెట్టుకున్నందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రినారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేస్తూదేశ చరిత్ర లోనే తొలిసారిగా ఒకే రోజు 4400 కోట్ల రూపాయలు సామాజిక. పెన్షన్లకు ఖర్చు చేసిన ఘనత మన చంద్ర బాబు నాయుడుకి దక్కుతుందని,కడప జిల్లా చాపాడు మండలం అయ్యా వారి పల్లె గ్రామ పంచాయితీ పరిధిలోని అయ్యవారి పల్లె, రామ దాసు పురం , తిమ్మయాపల్లెల్లో, సచివాలయ సిబ్బంది తో కలిసి పాల్గొన్న కడప జిల్లా పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి పి ముని శేఖర్ రెడ్డి తెలియ జేశారు, ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సర్పంచ్ రహంతుల్లా ఉప, సర్పంచ్ నాగన్న టీడీపీ నాయకులు వీరా రెడ్డి, రమణ రెడ్డి, వెంకటయ్య తది తరులు పాల్గొనడం జరిగింది.



# పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

### లబ్ధిదారులకు పెన్షన్లు అందజేస్తున్న బాలసుబ్రమణ్యం శ్రీధర్ రెడ్డి



**వీరబల్లి సూర్యవాస్తవం :** 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుని ఈనెల నుండే రూ. 4000 పెన్షన్ మరియు గడిచిన మూడు నెలల కాలానికి పెంచిన 1000 రూపాయలు చొప్పున 3000 రూపాయలు కలిపి మొత్తం 7000 రూపాయలు సోమవారం వీరబల్లి మండలం ఓదివీడు మట్లి వీరబల్లి టౌన్ గ్రామాల్లో పెన్షన్ల కార్యక్రమం నిర్వ హించారు ఈ కార్యక్రమం స్థానిక తెలుగుదేశం సీనియర్ నాయకులు తాటికుంట్ల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పెన్షన్ కార్యక్రమం నిర్వహించారు ఈ పెన్షన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజం పేట తెలుగుదేశం ఇంచార్జి సు గవాసి బాలసుబ్ర మణ్యం పాల్గొన్నారు , అనంతరం ఆయన పెన్షన్ దారులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెన్షన్ దారులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడం జరిగిందని ఈ నెల నుండి 4 వేల రూపాయలు చొప్పున ఇస్తున్నామని వారికి తెలిపారు టెన్షన్ దారులు అందరూ ముఖ్యమంత్రి కి రుణపడి ఉండాలని తెలిపారు అనంతరం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ సర్పంచ్ లు, కూటమి పార్టీ నేతలతో కలసి ఫించన్ ను లబ్ధిదారుల ఇంటికే వెళ్లిలబ్ధిదారుడునిశాలువా పూలమాలతో సత్కరించి సామాజికభద్రతఫించన్రూ. 7000, వికలాంగు లకు రూ. 6000, శాశ్వతంగా బెడ్ మీద ఉండే వారికిరూ. 15000అందజేశా మన్నారు అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్య మంత్రి మాన్యశ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో బాలసుబ్రమణ్యంని శాలువాలు గజమాలలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మట్లి సర్పంచి నాగార్జున చారి సా నీ పాయి సర్పంచి నేతి ఆంజనేయులు సింగల్ విండో అధ్యక్షులు కల్లూరి రామ్మోహన్ రెడ్డి రెడ్డి అప్ప రెడ్డి ఆంజనేయులు రెడ్డి గ్రంధి వాడపల్లి రవి శంకర్ ఈడిగ పల్లె రమేష్ శ్రీధర్ రెడ్డి మరియు అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించిన కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు అధికారులు, సర్పంచ్లు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# పేదల కళ్ళల్లో సంతోషం చూడడమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం

### కన్నుల పండుగగా పింఛన్లు పంపిణీ



**గుంతకల్లు ప్రతినిధి( సూర్య వాస్తవం) :** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 7000 రూపాయలు పెన్షన్ ఇస్తామ ని. చెప్పి ఏమాత్రం మాట తప్పకుండా ఒకటో తారీఖు నాడు పింఛన్లు పండగ చేస్తామని గతంలోని చెప్పారు అందులో భాగంగానే సోమవారం గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో పలువార్డులలో చంద్రబాబు. పవన్ కళ్యాణ్. చిత్రపటాలకు పాలాభిషేకం చేసి గుమ్మనూ రు ఈశ్వర్ చేతులుగా పంపిణీ కార్యక్రమం చేపట్టారు అనంతరం గుమ్మ నూరు ఈశ్వర్. జిల్లా అధ్యక్షుడు. వెంకట శివ యాదవ్ మాట్లాడుతూ రాక్షస పాలన పోయి ఇప్పుడు ప్రజల కోసం పనిచేసే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది గనుక రాష్ట్రంలో ప్రతి ఒక్క కుటుంబానికి లబ్ధి జరగడం కాయమన్నారు. ఎందుకంటే గత ప్రభుత్వం వైసీపీ అధికారంలోకి ఉన్నప్పుడు 1000 రూపాయలు పెన్షన్ పెంచ డానికి నాలుగు సంవత్సరాలు పట్టింది కానీ చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ పెంచుతానన్నాడు చెప్పిన మాట నెరవేర్చాడు ఇప్పుడే కాదు గతంలో ఎప్పుడు మేలు జరిగినా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతే. ప్రజలకు. తెలుగుదేశం పార్టీతోనే మేలు జరుగుతుంది. ఇచ్చిన హామీలన్నీ కచ్చితంగా దశలవారుగా నెరవేర్చి తీరుతామని తెలియజేశారు ఈకార్యక్రమంలోజనసేన పార్టీ మండల అధ్యక్షుడు ధనుంజయ. బిజెపి అధ్యక్షుడు అంజి నాయక్. ఆర్ఆర్రమేష్. ప్రభాకర్చౌదరి. గౌస్ పీరా. . కరూర్ శివశంకర్. మైనుద్దీన్. సుంకప్ప. నల్లపోతుల శ్రీనివా సులు. బొమ్మ మోహన్. శ్రీరాములు. కుమార్. రంగస్వామి. తెలుగుదేశం జనసేన బిజెపి నాయ కులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అనంతపురం నియోజకవర్గంలో ప్రారంభమైన పెన్షన్ల పండుగ



**అనంతపురం వైద్యం (సూర్య వాస్తవం) :** తెలుగుదేశం పార్టీ ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశానుసారం 30 వ డివిజన్ నందు మాజీ నగర మేయర్ స్వరూప డివిజన్ ఇంచార్జి దబ్బర రాజేష్ ఆధ్వర్యంలో జూన్ ఒకటో తారీకు తెల్లవా రుజామున 6 గంటలకు సచివాలయానికి వెళ్లి సచివాలయం సిబ్బంది, తెలుగుదేశం నాయకులు ,ప్రజలు కలిసి చంద్రబాబు నాయుడు ఫోటోకు పాలాభిషేకం నిర్వహించడం జరిగినది,తదుపరి అర్హులున్నప్రతిపెన్షనర్ ఇంటికి వెళ్లి సచివాలయం సిబ్బందితో పార్టీ 7000 అమౌంట్ అందజేయడం జరిగినది(ఏప్రిల్, మే ,జూన్, ఒక్కో నెలకు1000 చొప్పున జూలై నెలలో 4వేల తో కలిపి ఒక్కొక్కరికి 7000 పెన్షన్) ఇవ్వడం జరిగినది, ప్రతి ఇంటికి వెళ్తుంటే ప్రజల నుంచి భారీ స్పందన లభిస్తోంది. చంద్రబాబునాయుడుకి పెద్దలు ఆశీర్వచనాలు ఇస్తున్నారు. చెప్పిన మాట నిలబెట్టుకోవడంలో



- 30వ డివిజన్లో కోలాహలంగా పెన్షన్ల పంపిణీ
- అనంతపురంఅర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆదేశాల మేరకు
- నగర మాజీ మేయర్ స్వరూప డివిజన్ ఇంచార్జి దబ్బర రాజేష్ సారధ్యంలో పెన్షన్ల పంపిణీ
- ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న రాష్ట్రా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

మన ముఖ్యమంత్రికి సాధ్యమవుతుందని పెన్షన్ దారులు తమ ఆనందాన్ని తెలియజేస్తున్నారు రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే టిడిపి తోనే సాధ్యమని చెప్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం, జనసేన,బిజెపి కార్యకర్తలు ప్రజలు పతకమూరి బాబు,బెల్లం వేణు గోపాల్, ప్రభు,ప్రసాద్, నాగేంద్రమ్మ,రమడివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# ఒంటిమిట్టలో టీడీపీ నేతల్లో వర్గ పోరు

**ఒంటిమిట్ట సూర్య వాస్తవం :** ఒంటిమిట్టలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో టీడీపీ నేతల్లో వర్గపోరు తారస్థాయికి చేరింది. రాజంపేట టీడీపీ ఇన్ఛార్జ్ బాలసుబ్రహ్మణ్యం వర్గం సోమవారం ఉదయం పెన్షన్ పంపిణీ ప్రారంభంలో భాగంగా ముందుగా సీఎం, డిప్యూటీ సీఎం ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ఆ తర్వాత చమర్తి వర్గీయులు సుగవాసి వర్గీయుల ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ దగ్గరనే కార్యక్రమం ప్రారంభిస్తుండగా గమనించిన బాలసుబ్రహ్మణ్యం వర్గీయులు వారితో వాగ్వాదానికిదిగారు.

## ఆగస్టు 31 వరకు చేపల వేటకు విరామం

**కడప బ్యూరో సూర్యవాస్తవం:** జిల్లాలోని గండికోట జలాశయం, బ్రహ్మసాగర్ జలాశయం, సోమశిల వెనక జలాలలో జులై 1వ తేదీ నుంచి ఆగస్ట్ 31వ తేదీ వరకు చేపల వేట విరమించాలని కడప జిల్లా ఉప మత్స్య సంచాలకులు శాంత తెలిపారు. సహజంగా చేపల సంతానోత్పత్తికాలం అయినందున చేపల సంరక్షణ కోసం ఈ జలశయాల్లో చేపల వేట విరామం పాటించాలని పేర్కొన్నారు. ఎవరైనా ప్రభుత్వ నియమ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

# వృద్ధులు, వికలాంగుల పెదవుల పై చిరునవ్వు తెచ్చిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం

రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలుమల్లెలశ్రీవాణి



**రాజంపేట టౌన్ సూర్య వాస్తవం :** ఎన్నికల ప్రచార సమయంలో టిడిపిఅదినేత ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఇచ్చిన మాటకు కట్టుబడి అవ్వా తాత లకు ఇచ్చే పెన్షన్నీ 3000 నుండి 4000 పెంచి, మూడునెలల బకాయి కలిపి 7000 రూపా యాలు ఇవ్వడంతో అవ్వా తాతల ఇళ్ళల్లో పండుగ వాతావరణం నెలకొంది అని రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లెల శ్రీవాణి అన్నారు. వికలాంగులకు 6000 రూపా యలు పక్షవాతం లేదా శాశ్వతంగా మంచానికి పరిమితమైన వారికి 15000 రూపాయాలు ఇవ్వడంతో వారి ఆనందానికి అవధులు లేవు అనితెలియజేశారు. రాజంపేట పట్టణం లోని బోయపాలెం1, బోయపాలెం 2, ఈడిగపాలెం వీధులలో పెన్షన్ దారుల ఇంటి వద్దకే వెళ్లి నగదు అందచేసినప్పుడు వారి కళ్లలో ఆనందం చూశామని, వారి నిండు మనసుతో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు నీ ఆశీర్వదించారు అని, ఇలాంటి ఇంకా మరెన్నోమంచిసంక్షేమపథకాలతో అంధకారంలో కూరుకుపోయిన ఆంధ్రప్రదేశ్ నీ వెలుగు బాటల్లో టీడీపీ ప్రభుత్వం నడుపుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ విజయ్ కుమార్, కౌన్సిలర్ తుపాకుల అశోక్ , పట్టణ అధ్యక్షుడుడిఆర్యల్ మణి పట్టణ కార్యదర్శి అబూ బాకర్,తుపాకుల గోపి, ఆనంద్, గంగయ్య, మేకల కృష్ణ, మల్లెల సుబ్బారాయుడు, ఈశ్వర్, భోగ్యం బాబు టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సయ్యద్ మెహతాజ్ బేగం



**రైల్వే కోడూరు (సూర్య వాస్తవం) :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సయ్యద్ మెహతాజ్ బేగం మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఎన్టీఆర్ బరోసా మాటను నిలబెట్టుకుని ఈనెల నుండే 4, వేల రూపాయలు పెన్షన్ గడిచిన మూడు నెలల కాలానికి పెంచిన 1000 రూపాయలు చొప్పున 3 వేల రూపాయలు కలిపి మొత్తం 7, వేల రూపాయలు సోమవారం రైల్వేకోడూరు మండలం జగడంపల్లి బాలాజీ నగర్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం సచివాలయ సిబ్బంది సమన్వయంతో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం మెహతాజ్ మాట్లాడుతూ పెంచిన పెన్షన్లు సామాజిక భద్రత ఫించన్ 7, వేల రూపాయలు, వికలాంగులకు 6, వేల రూపాయలు శాశ్వతంగా బెడ్ మీద ఉండే వారికి 15, వేల రూపాయలు లబ్ధిదారులకు అందజేశామని ఆమె పేర్కొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్, ఆడిటర్స్ డే

సమాజ సేవకు పునరంకితమవ్వండి – డా యం.విరూపాక్ష రెడ్డి, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్



**అనంతపురం (సూర్య వాస్తవం) :** లయన్స్ క్లబ్, గుత్తి ఆధ్వర్యంలో డాక్టర్స్ డే ఘనంగా జరుపుకున్నారు. జులై 1 ను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) జాతీయ వైద్యుల దినోత్సవంగా ప్రకటించిఆనవాయితీగా జరుపుకుంటుంది . బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ బిధన్ చంద్ర రాయ్ జన్మదినోత్స వాలను పురస్కరించుకుని ఈ రోజును జరుపుకుంటారు. విపత్కర పరిస్థితులలో ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సేవ చేస్తున్న వైద్యులు మరియు ఆరోగ్య కార్యకర్తలందరికీ ఈ రోజు అంకితం చేయబడింది. ప్రాణాలను కాపాడటానికి నిరంతరం కష్టపడుతున్న దేవదూతల కంటే వారు తక్కువ కాదు, అంటే వారి ప్రాణాలను పణంగా పెట్టడం. జాతీయ వైద్యుల దినోత్సవం ప్రజలందరి జీవితంలోని వైద్యులు, నర్సులు ఆరోగ్య సంరక్షణ నిపుణులందరికీ వారు ప్రజల కోసం చేసిన సేవాలన్నంటికీ కృతజ్ఞతలు ప్రజా ఆరోగ్యం అనారోగ్యం బారిన పడినప్పుడు పౌర సమాజం దానికి కాయ కల్ప చికిత్స చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజా సైన్సు వేదిక రాష్ట్ర అధ్యక్షులు డా .ఎం సురేష్ బాబు తెలిపారు. ప్రజా ఆరోగ్య వ్యవస్థను ప్రభుత్వం పటిష్టం చేసి అందరికి ఆరోగ్యన్ని సమకూర్చి నప్పుడే ఉత్తమ పౌర సమాజం ఏర్పడుతుందని అభిప్రాయ పడ్డారు. లయన్ జిలాన్ ఖాన్, మక్బుల్, నూతన అధ్యక్షులుశ్రీనివాసులు,కోశాధికారి శివ తదితరులు పాల్గొన్నారు అనంతరం డా సి ఎల్లప్ప , డా పయ్యావుల మణిదీప్, డా శాంతిప్రియ,డా తిరుపతి నాయుడిని ఘనంగా సన్మానించారు.



## టిడిపి నాయకుల ఆధ్వర్యంలో పెన్షన్ పంపిణీ



**కాశినాయన, సూర్యవాస్తవం :** కాశినాయన మండలం రెడ్డి కొట్టాల గ్రామంలో టిడిపి నాయకులు ఒబినేని రోహిత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అవ్వ తాతలకు వికలాంగులకు ఇంటి దగ్గరికి వెళ్లి స్వయంగా పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,జిల్లా కార్యదర్శి మురళీ కృష్ణ యాదవ్, బాలాజీ, నరసింహులు,రామకృష్ణ,శీనుపాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేందర్ గౌడ్ చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ



**గుంతకల్లు ప్రతినిధి సూర్య వాస్తవం :** గుంతకల్లు పట్టణంలో 20 వార్డు నందు సోమవారం అధికారులతో కలిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్.మరియు పవన్ గౌడ్.చేతుల మీదుగా పింఛన్ పంపిణీ చేపట్టారు అనంతరం మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల కోసం నిరంతరం ఆలోచించే.శ్రామికుడు.ప్రజలే దేవుళ్ళుగా నడుచుకుంటున్నటువంటి.ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడుఎంతోఆలోచన చేసి రాష్ట్ర ప్రజలకు మేలు చేయాలని ఉద్దేశంతోనే ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చారు.హామీలలో భాగంగానే మొట్టమొదటగా మీ అవ్వ తాతల కోసం ప్రతి ఒక్క కుటుంబంలో వెలుగు నింపడానికే నాలుగు వేల రూపాయలు పెన్షన్ చేస్తానని చెప్పడమే గాక. గత మూడు నెలలది ఈ నెలది ఒకేసారి ఏడు వేల రూపాయలు ఇస్తాను. గతంలోని చెప్పాడు ఏమాత్రం ఆలోచన చేయకుండా ఎన్టీఆర్ భరోసా పేరుతో 7000 రూపాయలు అందించారు ఏది ఏమైనా రాబోయే రోజుల్లో కూడా తెలుగుదేశం పార్టీ కారులో ఉన్నంతకాలం రాష్ట్ర ప్రజలకు మేలు జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర కూడా తెలియజేశారు ఈ కార్యక్రమంలో అనిల్ గౌడ్ శ్యాం కుమార్ విజయ్ అతి నజీర్ గౌతమ్ గణేష్ బబ్లు ఎన్డీఏ కూటమి కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కేసుల పరిష్కారంలో కడప జిల్లాకు రెండో ర్యాంకు

**కడప బ్యూరో సూర్య వాస్తవం :** జూన్ 29వ తేదీన ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా 22 బెంచుల్లో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం జరిగింది. ఈ జాతీయలోక్అదాలత్కార్యక్రమంలోజిల్లావ్యాప్తంగా2367కేసులను పరిష్కరించారు. ఇందులోక్రిమినల్ కేసులు2036,సివిల్ కేసులు217,ఫ్రీలిటిగేషన్ కేసులు114పరిష్కారమయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగాకేసులపరిష్కారంలోఉమ్మడి కడప జిల్లారెండవర్యాంకులోనిలిచినట్లున్యాయశాఖఒకప్రకటనలో వెలువరించింది.

## బొజ్జ రోశన్న ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ

**పోరుమామిళ్ల సూర్య వాస్తవం:** తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన వెంటనే పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేయాలని అవ్వ తాతల ముఖంలో చిరునవ్వు నింపాలని చేసిన పంపిణీ కార్యక్రమం విజయవంతంగా జరుగుతోందని బద్వేల్ నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి బొజ్జ రోశన్న అన్నారు. పోరుమామిళ్ల మండలం అక్క రెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ గొడుగునూరు గోపాలమ్మ ఆధ్వర్యంలో అక్కల్ రెడ్డి పల్లె, కృపా నగర్, జిల్లెల్ల, వాసుదేవపురం, వెంకటాపురం గ్రామాలలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన స్వయంగా ప్రారంభించి, పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ మరిన్ని సంక్షేమఅభివృద్ధి కార్యక్రమాలను చేపట్టబోతోందని, ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలోనికార్యక్రమాలుఅమలుచేయబోతున్నట్లుతెలిపారు. పోరుమామిళ్ల మండలటిడిపినాయకులుఎన్ భైరవ ప్రసాద్, జయరాం, జనసేన నాయకులు సిద్దు, టిడిపి నాయకులు కిషోర్, యాదవ్, జనార్దన్, గురయ్యపాల్గొన్నారు.



# తల్లి జన్మనిస్తే వైద్యుడు పునర్జన్మ ఇస్తాడు

వైద్యం నారాయణ హరి – లయన్ పోతుగుంట రమేష్ నాయుడు



**రాజంపేట టౌన్ సూర్య వాస్తవం :** రాజంపేటలో ఐఎంఏ హాల్ నందు జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ రాజంపేట వారిచే వైద్యులకు సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి సి రాయ్ జన్మదినాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా జూలైఒకటోతారీఖునజాతీయ వైద్యుల దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని ఈ సందర్భంగా డాక్టర్లకు ఎంతో గురుతమైన బాధ్యత ఉందని రోగులకు సరైన సమయంలో సరైన చికిత్స అందించాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు వైద్యుల దినోత్సవ సందర్భంగా రాజంపేటలోని ప్రముఖ వైద్యులు ఆయన డాక్టర్ నవీన్ కుమార్ డాక్టర్ శ్రీహరి డాక్టర్ అబూబకర్ణ సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సంగరాజు నరసింహరాజు కార్యదర్శి పీ సంతోష్ కోశాధికారి నరసింహ సభ్యులు డాక్టర్ సుధాకర్ పోతుగుంట రమేష్ నాయుడు పిడికిట్టి నాగేశ్వరరావు పెనిగల్లపాటి చంద్ర టి లక్ష్మీనారాయణ షేక్ అబ్దుల్లా ఏ వెంకటసుబ్బయ్య డాక్టర్ జగన్మోహన్ డాక్టర్ బాలరాజు లయన్ నాజర్ రామచంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వైద్య దినోత్సవం



డాక్టర్లను సన్మానిస్తున్న హాస్పిటల్ సిబ్బంది

**దువ్వూరు, సూర్యవాస్తవం :** జాతీయ వైద్యుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల కేంద్రమైన దువ్వూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జాతీయ వైద్యుల దినోత్సవం నిర్వహించినట్లు డాక్టర్ హేమలత, డాక్టర్ వికసిత, డాక్టర్ రోషిణి లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ అంతట ప్రతి సంవత్సరం జూలై ఒకటవ తేదీనజాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. డాక్టర్బిధాన్చంద్రరాయ్ 1882 జులై ఒకటవ తేదీన జన్మించారని తెలిపారు. అందువలనభారతదేశమంతటాజూలై1జాతీయవైద్యులదినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ముగ్గురు మహిళ వైద్యాధికారులను పిహెచ్ సి సిబ్బందిఘనంగాసన్మానించారు.ఏఎన్ఎంలు,హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫించన్లు పెంచి మాట నిలుపుకున్న చంద్రబాబు

**పొద్దుటూరు, (సూర్యవాస్తవం):** అధికారంలోకి రాగానే తొలి నెలలోనే మేనిఫెస్టోలో తెలిపిన విధంగా ఫించన్లు పెంచిన ముఖ్యమంత్రి చంద్రబాబు మాట నిలుపుకున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి తెలిపారు. సోమవారంమండల పరిధిలోని సోములవారిపల్లె పంచాయితీ ఈశ్వర రెడ్డి నగర్ ఏడవ వార్డులో రామాలయం వద్ద సోమవారం ఆయన ఎన్టీఆర్ భరోసా వృద్ధాప్య పింఛన్లను పంపిణీ చేశారు. నూతనంగా పెంచిన 4,000 పింఛన్ తో పాటు అదనంగా ఏప్రిల్ మే జూన్ నెలలకు గాను వెయ్యి రూపాయల చొప్పున 3000 మొత్తం కలిపి 7000 రూపాయలు 2212 మందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఘంటసాల వెంకటేశ్వర్లు పూలసాల గంగాధర్ పైడాల సుబ్బారెడ్డి హనుమంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# శాంతి పురం మండల డిప్యూటీ సర్వేయర్ సస్పెండ్

**శాంతిపురం సూర్య వాస్తవం :** శాంతిపురం మండల డిప్యూటీ సర్వేయర్ ఎస్.సద్దాం హుస్సేన్ ను సస్పెండ్చేస్తూ జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.జూన్ 27 న ఒక రైతు నుంచి సర్వే పని పూర్తి చేయడానికి 1 లక్ష రూపాయలు డిమాండ్ చేశారని డిప్యూటీ సర్వేయర్ పై ఒక రైతు ఆయనపై అభియోగం మోపారు. దీంతో జెసి ఆ మేరకు ఆయన వద్ద నుంచి లిఖిత పూర్వకంగా సమాధానం కోరగా అందుకు ఆయన ఇచ్చిన సమాధానం పై జాయింట్ కలెక్టర్ విచారణకు ఆదేశించారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసస్ యాక్ట్ 8 ప్రకారం సర్వే ల్యాండ్ రికార్డ్స్ వారు జిఓఎం ఎస్ 102 రెవెన్యూ (%జూ%2) ప్రకారం ఆయన సస్పెన్షన్ కు సిఫార్స్ చేయగా ఆ మేరకు జాయింట్ కలెక్టర్ ఆయనను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ మేరకు ఆయన విచారణకుసహకరించడంతో పాటు శాంతిపురం మండల కేంద్రములో వుండాలని ఆదేశాలు జారీ చేశారు, మరియు మండలములో పనిచేసిన మండల సర్వేయరు మరియు గ్రామ సచివాలయము లో పనిచేయు గ్రామ సర్వేయర్లు సర్వే పనికి సంబంధించిన అర్జీలను సకాలములో పరిష్కరించాని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలిగించకుండా సర్వే పనులకు సంబంధించినవన్నీసకాలములోపూర్తి చేయాలనిని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు

# ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం తెలుగుదేశం ప్రభుత్వం పెన్షన్ల పంపిణీ కార్యక్రమం

**కడప ప్రతినిధి సూర్య వాస్తవం :** కడప జిల్లా వ్యాప్తంగా తెల్లవారుజామున నుంచే సచివాలయ సిబ్బందితో తెలుగు దేశం పార్టీ క్యాడర్లు లబ్దిదారుల ఇళ్ళ వద్ద పెంచిన పెన్షన్ లను ఒక పండగలా పంపిణీ చేస్తున్నారు. దీంతో లబ్దిదారుల కళ్ళలో ఆనందం వెల్లివిరుస్తుంది. కడప నగరంలోని 28 వ డివిజన్ శారద నిలయం విధితో పాటు పూసల వీధిలో మాజీ డిప్యూటీ మేయర్ టీడీపి నేత ఆరిఫుల్లా సచివాలయ సిబ్బందితో కలిసి లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు భరోసా కల్పిస్తూ 30 రూపాయల నుంచిపెన్షన్ను ప్రారంభించడం జరిగింద న్నారు.



సిఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చినహామీ ప్రకారం 4 వేల రూపాయలు పెన్షన్లను లబ్దిదారులకు ఇవ్వడంతో లబ్దిదారుల ఆనందం వ్యక్తం చేస్తున్నార న్నారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు దేవుడు ఆయురా రోగ్యాలు ప్రసాదించాలనిఆరిఫుల్లాపేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో యువ నాయకుడు అబ్దుల్, కమల్ భాష, షామీర్, షా మహమ్మద్, మున్నా, సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు వరం ఎన్టీఆర్ భరోసా

## ఇచ్చిన హామీ చంద్రబాబుకే సాధ్యం

## అట్టహాసంగా శేషమాంబ పురంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం



**రాజంపేట సూర్య వాస్తవం :** నిరుపేదలకు వరం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పల్లం దొరబాబు, పసుపులేటి చంద్రశేఖర్ అన్నారు. సోమ వారం మండల కేంద్రంలోని శేష మాంబ పురంలో గ్రామ పంచాయతీలో అట్టహాసంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీల్లో భాగంగా పెంచల దారులకు 7000 రూపాయలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈరోజు రాష్ట్రంలో పండుగ వాతావరణం నెలకొందని ఇంటింటికి పింఛన్ల పంపిణీ సంక్రాంతి పండుగల జరుగుతుందన్నారు. వచ్చే నెల నుండి వృద్ధులు వితంతువులకు 4000 వికలాంగులకు 6000 రూపాయలు చొప్పున పింఛన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయడం చంద్రబాబుకేసాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శివ శంకర్,మణికంఠ,హరిచంద్రప్రసాద్,రమణయ్య,లక్ష్మీనరసయ్య, రజనీ కాంత్, చంద్రశేఖర్,ప్రభాకర్, చెన్నకేశవులు,వెంకటేష్, మారయ్య పాల్గొన్నారు.

# అవ్వ తాతల సంక్షేమమే ముఖ్యమంత్రి ఆశయం

## టిడిపి ఇన్చార్జి ముక్కారూపానంద రెడ్డి



**రైల్వే కోడూరు (సూర్య వాస్తవం):** రైల్వే కోడూరు మండలంలోని వెంకటరెడ్డి పల్లి, ,తిమ్మిశెట్టిపల్లి, ధర్మాపురం తదితర ప్రాంతాలలో సోమవారం రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ కింగ్ మేకర్ ముక్కా రూపానంద రెడ్డి చేతులమీదుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లనులబ్ధిదారులకుఅందజేశారు. ఈ సందర్భంగారూపానందరెడ్డిమాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్ని కలలో ఇచ్చినహామీలనుభాగంగాలబ్ధిదారులకు ఒక్కొక్కరికి 7వేల రూపాయలు పింఛన్లను మంజూరుచేసి పెన్షన్ల పండుగగా ఒకటవ తేదీన వైభవపేతంగా అందజేశారు. అదేవిధంగాగతప్రభుత్వం ఉత్తుత్తి చేతగాని హామీలను గుప్పించి ప్రజలచేతచీకొట్టించుకున్న వైనం అందరికీ తెలిసిందే. అయితే అనుభవశాలి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటకు కట్టుబడి 7వేలరూపాయలులబ్ధిదారులకు అందజేసినారని ధైర్య సాహస కార్యక్రమముని అన్నారు. దేశంలో ఎక్కడా ఇవ్వని పెన్షన్ కార్యక్రమాన్ని ఆంధ్ర ప్రదేశ్ లో ఒకే ఒక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ సహసానికి ఒడిగట్టారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాతంశెట్టి నాగేంద్ర,గుండయ్యనాయుడు, కమతం నాగరాజు, రవికుమార్రాజు, సతీష్ రాజు, తల్లెం రమణారెడ్డి, తిరుపాలు, వేణుగోపాల్ రెడ్డి, తిరుపతి శేఖర్, సుబ్బరామిరెడ్డి,కొప్పులఅరవింద్తోపాటు తెలుగు దేశం జనసేన పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# 7వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం

**హిందూపురం టౌన్ (సూర్యవాస్తవం):** ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు ముక్కడిపేట 7వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం సచివాలయం సిబ్బందితోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని పింఛన్ 7000 రూపాయలు తో పాటు ప్రతి పింఛన్దారునికి స్వీట్ బాక్స అందించారు టిడిపి నాయకులు చంద్రబాబు నాయుడు చిత్రపటాన్ని పాలాభిషేకం చేశారు ఈ డబ్బులు అందుకున్న అవ్వా తాతల కళ్ళలో ఆనందం వర్ణనాతీతం దేశంలో ఏ రాష్ట్రంలోనే లేని విధంగా ఇంత పెద్ద మొత్తంలో పెన్షన్ మంజూరు చేయడం తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబు నాయుడు వల్లే సాధ్యమైంది ఈ మహత్తరమైన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అమర్ నెట్టప్ప 7వ వార్డు ఇంచార్జ్ అంజాద్ సనావుల్లా మహబూబ్ బాషా అక్బర్ సలీం అల్లా బకాష్ అబుబకర్ మహిళలు పాల్గొని పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు





# అతిసార వ్యాధి నుండి మీ పిల్లలను రక్షించండి

## (స్టాప్ డయేరియా )-చాపాడు వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి



**మైదుకూరు సూర్యవాస్తవం :** అతిసార వ్యాధి గురించి చాపాడు మండలంలోని ప్రజలు అందరు తెలుసుకోవాలనిచాపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి అలాగే నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ కావ్య మాధురి ఆసుపత్రికి వచ్చిన ప్రజలకు సూచించారు.స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, నక్కలదిన్నె ఆసుపత్రులలో " స్టాప్ డయేరియా "అనే కార్యక్రమంను జులై ఒకటవ తేదీ నుండి ఆగస్టు 31 వ తేదీ వరకు జరుగుతుందని డాక్టర్లు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్లు శ్రీవాణి, కావ్య మాధురి ప్రజలతో మాట్లాడుతూ మీ బిడ్డలకు ఒక రోజులో మూడు లేదా నాలుగు అంతకంటే ఎక్కువ సార్లు పలుచగా విరోచనాలు అయితే దాన్ని అతిసార అంటారని, అందువలన విటమిన్ "ఏ " సిరప్ త్రాగించాలి, స్వచ్ఛమైన తాగునీటిని ఉపయోగించాలి.భోజనానికి ముందు, మరుగు దొడ్డి ఉపయోగించిన తర్వాత చేతులు సబ్బుతో కడుక్కోవాలని, తల్లి పాలు మాత్రమే ఇవ్వడం అనుబంధ ఆహారం, రోటా వైరస్ మరియు తట్టు టీకాలు వేయించాలన్నారు. వ్యక్తి గత, పరిసరాల పరిశుభ్రతను గురించి తెలియజేశారు. ఎల్లప్పుడూ మరుగు దొడ్డిని ఉపయోగించాలి, మొదటి ఆరు నెలలు తప్పని సరిగా తల్లి పాలు తగించాల న్నారు. డయేరియా వ్యాధి ఉన్నప్పుడు ఓఆర్ ఎస్ ద్రావణం, జింక్ మాత్రలు చికిత్స తీసుకోవాలన్నారు. ఓఆర్ ఎస్ ద్రావణం శరీరం కోల్పోయిన నీటిని మరియు ఖనిజాలను తిరిగి నింపుతుందని, జింక్ మాత్రలు రోగనిరోధక వ్యవస్థను మెరుగు పరుస్తుందని డాక్టర్ శ్రీవాణి డాక్టర్ కావ్య మాధురి పేర్కొన్నారు.5 సంవత్సరాల పిల్లలు ప్రతిది వాంతి చేసుకుంటూఉంటే,అనారోగ్యానికి గురి అవుతుంది ఉంటే, ఆసక్తి లేకుండా ఉంటే లేదా అపాస్మరక స్థితి, వేగంగా శ్వాస తీసుకోవడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా ఉండడం, మూర్ఛలు, పిట్స్ రావడం లాంటివి,వచ్చినప్పుడు వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసికొని రావాలన్నారు, వెంటనే చికిత్స అందిస్తే ప్రాణాపాయం ఉండదని వారు ప్రజలకు తెలిపారు.అలాగే స్టాప్ డయేరియా కు సంబందించి " ఓఆర్ఎస్ జింక్ కార్నర్ ఏర్పాటు చేశారని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారి యం. రాఘవయ్య, సూపర్ వైజర్స్ సరస్వతీ, బాబురెడ్డి, ఫార్మసీ అధికారి జి.సుభాషిణి, యుడిసి లోకేష్, ల్యాబ్ టెక్నీషియన్ పద్మావతీ, స్టాఫ్ నర్స్ సావిత్రి సిబ్బంది నరేష్, కళావతి, ప్రజల పాల్గొన్నారు.

## డాక్టర్ నాగేంద్ర ప్రసాద్,ఆడిటర్ ఖాజా హుస్సేన్‌లకు ఘన సన్మానం



**కడప సూర్య వాస్తవం:** కడప నగరంలోని జడ్పీ ఆఫీస్ దగ్గర ఉన్న నిహార్ స్కిల్ సెంటర్ లో మౌలానా ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ షబ్బీర్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే, ఆడిటర్స్ డే ను పురస్కరించుకొని ప్రముఖ సీనియర్ వైద్యులు, రాష్ట్ర ఇండియన్ పీడియాట్రిక్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, ఐఎంఏ మాజీ అధ్యక్షుడు డాక్టర్ కే నాగేంద్రప్రసాద్, కడప చార్టెడ్ అకౌంటెంట్ బ్రాంచ్ మాజీ చైర్మన్, సికాస మాజీ చైర్మన్ ఆడిటర్ సి ఏ కె ఖాజా హుస్సేన్ లను ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ ప్రెసిడెంట్ పాలెంపల్లి జయభారత్ రెడ్డి, జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు టి నరసింహ మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ డాక్టర్లు అందిస్తున్న సేవలు ఎంతో ప్రశంసనీయమన్నారు.అలాగేఆడిటర్లుఅందిస్తున్నసేవలుకూడా ఎంతో అభినందనీయమన్నారు. డాక్టర్ కె నాగేంద్రప్రసాద్ గత 32 సంవత్సరాల నుండి వైద్య వృత్తిలో సేవలం దిస్తూ, జిల్లా నుండే కాకుండా రాష్ట్ర స్థాయిలో కూడా డాక్టర్ గా అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. ఆడిటర్ సిఏకే ఖాజా హుస్సేన్ గత 20 సంవత్సరాలుగా ఆడిట్ ద్వారా సేవలందించడం అభినందనీ యమన్నారు. డాక్టర్ కె నాగేంద్ర ప్రసాద్ డాక్టర్స్ డే గురించి పలు సందేశాలు ఇచ్చారు. ఆడిటర్ సి ఏ కే ఖాజా హుస్సేన్ ఆడిట్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నిహార్ మల్టీ స్కిల్ మేనేజింగ్ పార్ట్నర్ షేక్ ముజీబ్, డాక్టర్ స్వర్ణలత, సొసైటీ సభ్యులు సిద్ధిక్ అలీ,సయ్యద్‌సుల్తాన్ సలావుద్దీన్, నిహార్‌స్టాఫ్,విద్యార్థులుపాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారుల స్పందన



**పూతలపట్టు సూర్యవాస్తవం:** వికలాంగుల పెన్షన్ ద్వారా వచ్చే రూ.6,000/–తో నా ఆరోగ్యం బాగు చేసుకుంటా.పూతలపట్టు మండలం, పేటమిట్ట కు చెందిన లబ్ధిదారు లత మాట్లాడుతూ తనకు ఆసుపత్రి ఖర్చులకు చాలా డబ్బులు అవసరమయ్యేవని, గతంలో అందిస్తున్న రూ.3,000/– పెన్షన్ తన అవసరాలకు సరిపోయేవి కాదని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందిస్తున్న రూ.6,000/– పెన్షన్ తో తన ఆరోగ్యాన్ని బాగు చేసుకోవడానికి వినియోగించుకుంటానని,తనను ఆర్థికంగా ఆదుకుంటున్న ముఖ్యమంత్రి కలకాలం చల్లాగా ఉండాలని కోరుకుంటున్నానని, ఇచ్చిన మాట ప్రకారం జూలై 01 నుండి అదనంగా పెన్షన్ అందిస్తున్నందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

## రాజంపేట పట్టణంలో 10,000 మట్టి శివలింగాలు తయారుచేసిన మహిళలు





**రాజంపేటసూర్య వాస్తవం:** రాజంపేట పట్టణంలోని మహిళలందరూ కలిసి పదివేల మట్టి శివలింగాలు తయారు చేశారు. వారణాసిలోని సామవేదం షణ్ముఖ శాస్త్రి ఆధ్వర్యంలో కార్తీక మాసంలో జరగబోయే కోటి శివలింగాల పూజా కార్యక్రమానికి రాజంపేట మహిళలందరూ కలిసి పదివేల మట్టి శివలింగాలు ఏర్పాటు చేశారు. వాటిని తిరుపతి సేవా సంఘం ఆధ్వర్యంలోవారణాసికి తరలిస్తు న్నారు. ఈ కార్యక్రమలో మహిళలందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో పాల్గొని ఆ మట్టి శివలింగాలు తయారు చేయడంలో ప్రముఖ పాత్రలు పోషించారు వారందరికీ కూడా ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలగాలని తయారీ చేయించిన మహిళలు తెలియజేశారు.

# ప్రజా సమస్యలు తీర్చడమే లక్ష్యం

– పెనగలూరు ఎస్టి కాలనీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ – లబ్ధిదారులకు పెన్షన్లు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్సీ బత్యాల



**పెనగలూరు సూర్యవాస్తవం :** 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుని ఈనెల నుండే రూ. 4000 పెన్షన్ మరియు గడిచిన మూడు నెలల కాలానికి పెంచిన 1000 రూపాయలు చొప్పున 3000 రూపాయలు కలిపి మొత్తం 7000 రూపాయలు నేడు 01-07-2024వ తేదీ సోమవారం నాడు రైల్వేకోడూరు నియోజకవర్గం పెనగలూరు మం డలం పెనగలూరు గ్రామపంచాయతీ లోని గాంధీ నగర్ ఎస్టి కాలనీ నందు అధికారులు, సర్పంచ్ లు, కూటమి పార్టీ నేతలతో కలసి ఫించన్ ను లబ్ధిదారుల ఇంటికే వెళ్లి లబ్ధిదారుడుని శాలువాతో సత్కరించి సామాజిక భద్రత ఫించన్ రూ.7000, వికలాంగులకు రూ. 6000 రూపాయలు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు అనంతరం గ్రామస్తులతో సమావేశం వారి సమస్యలను అడిగి తెలుసుకుని మండల తాసిల్దార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లను పిలిపించి ప్రజా సమస్యలను తెలియజేశారు., అలాగే విద్యుత్, సాగునీరు, పిల్లలకు పాఠశాల, ఇంకా ల సమస్యలను ప్రజలు బత్యాల దృష్టికి తీసుకురాగా పై సంబంధిత అధికారులతో చరవాణి ద్వారా మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికై కృషి చేశారు.లిఈ సందర్భంగా ఆయన చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఏర్పడగానే జూన్ 1 తేదీ నేడే మాట ఇచ్చిన విధంగా సామాజిక భద్రత ఫించన్ రూ. 4000 గడిచిన మూడు నెలలకు 1000 చొప్పున 3000 కలిపి 7000 రూపాయలు, వికలాంగులకు గతంలో 3000 రూపాయలు ఇస్తున్న దాన్ని రూ. 6000 శాశ్వతంగా బెడ్ మీద ఉండే వారికి 15000 రూపాయలు ఫించన్ అందజేసి వారికి అండగా నిలబడటం చాలా సంతోషంగా ఉంది., అలాగే పెనగలూరు పంచాయతీలోని గాంధీనగర్ ఎస్టి కాలనీ నివాసులై ఉంటూ ఫించన్ కు అర్హులైన ఫించన్ రాని వితంతువులకు మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఈ నెల నుండి మీకు ఫించన్ వచ్చేవరకు 2000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తానని వారికి హామీ ఇచ్చి భరోసా కల్పించారు.అలాగే గ్రామస్తులు నా దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను కూడా పై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెల్లానని అతి త్వొందరలోనే ప్రజల సమస్యలను తీర్చే దానికి నా వంతు ప్రయత్నం చేస్తానని వారికి భరోసా కల్పించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు బత్యాల ని శాలువాలు గజమాలలతో ఘనంగా సత్కరించి స్వీట్స్ తినిపించుకుని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు అధికారులు, సర్పంచ్ లు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## శింగనమల నియోజక వర్గంలో 30.39కోట్లు పంపిణీ

ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ





**నార్పల సూర్య వాస్తవం:** సింగనమల నియోజక వర్గంలో 30.39 కోట్లు పింఛన్ల మొత్తం అందించిన ఘనత సీఎం చంద్రబాబు దేనని శింగనమల శాసన సభ్యురాలు బండారు శ్రావణి శ్రీ తెలిపారు. సోమవారం శింగనమల నియోజక వర్గంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన చేసి పింఛన్ల పంపిణీ చేశారు. బుక్కరాయసముద్రంమండలం లోని ఎమ్మెల్యే స్వగ్రామం సిద్దరాంపుర, నార్పల మండలం బి.పప్పురులో పుట్లూరు,శింగనమల, గార్లదిన్నే, యల్లనూరు మండల లో పర్యటించి స్థానిక టిడిపి నాయకులను కలుపుకొని పింఛన్లు పంపిణీ చేశారు. కేంద్రంలో పెన్షన్ పంపిణీ పై ఎమ్మెల్యే బండారు బండారు శ్రావణి శ్రీ మీడియా సమావేశం నిర్వహించారు.పలు కాలనీలో వృద్ధులతో కలిసి కేక్ కటింగ్ చేసి సంబరాలుచేశారు. ఇంటికి పెద్దకొడు కుల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును వృద్ధులు కొనియడుచున్నరన్నారు.దేశ చరిత్రలోనే ఒక ముఖ్యమంత్రి ఇంటికి వెళ్లి ఫించన్ ఇవ్వడం ఎప్పుడు చూడలేదన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా పెన్షన్ దారులకు 30కోట్ల 39 లక్షల రూపాయలు పంపిణీ చేశామన్నారు.కొందరు అర్హులకు అందకుండారాజ కీయ కక్షతో వృద్ధులకు ఫించన్లు అడ్డుపడిన వాటిని తిరిగి ఫించన్ వచ్చేలా చేస్తాం అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాలాంటి యువతకు ఎంతోమందికి ఆదర్శం అన్నారు.ఒక విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.పెన్షన్ పంపిణీతో రాష్ట్రమంతా ఒక పండుగ వాతావరణం నెలకొనిదన్నరు.వృద్ధులు ,పెన్షన్ దారుల ముఖంలో ఆనందం చూస్తుంటే నియోజకవర్గంలో మరింత అభివృద్ధి చేయాలని వుందన్నారు.ఈకార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఆలం నరసా నాయుడు, టిడిపి జిల్లా నాయకులు ఆలం వెంకట నరసా నాయుడు, టిడిపి నాయకులు ఆకుల ఆంజ నేయులు, బాబు, అనిల్, తేజ,జనసేన నాయకులు రామకృష్ణ,తుపాకుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ లబ్ధిదారుల కళ్లల్లో ఆనందభాష్పాలు



**ఖాజీపేట సూర్యవాస్తవం :** మండల కేంద్రమైన ఖాజీపేటలో ని పుల్లూరు పంచాయతీ పరిధిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ వద్ద సోమవారం రోజున ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో భాగంగా పుల్లూరు పంచాయతీలోని టిడిపి నాయకులు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా.చంద్రబాబు నాయుడు చిత్రపటానికి మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా.సుధాకర్ యాదవ్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు అనంతరం పంచాయతీలోని కంచన్దారులకు



పెన్షన్దారులకు పెన్షన్ పంపిణీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఇచ్చిన మాటకి కట్టుబడిన వ్యక్తి అని ఇచ్చిన మాట ప్రకారమే వృద్ధులకు వితంతువులకు 7000 రూపాయలు అదేవిధంగా దివ్యాంగులకి 6000 రూపాయలు పెన్షన్ ఇచ్చారని గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని వైసిపి సర్వనాశనం చేసిందని మళ్లీ రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే ఒక చంద్రబాబుకే సాధ్యమని లబ్ధిదారుల ఇంటికే నేరుగా వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని వారు కొనియాడారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఏప్రిల్ మే జూన్ నెలలకి సంబంధించిన 3000 రూపాయలు మొత్తం కలిపి 7 వేల రూపాయలను అందిస్తున్నారని లబ్ధిదారులకు వారు వివరించారు చంద్రబాబు నాయుడు మాట ఇస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ మాట తప్పరని లబ్ధిదారులకు వారు తెలియజేశారు చంద్రబాబు నాయుడు ఎలక్షన్ కు ముందు ఏదైతే మాట ఇచ్చారో ఆ మాటకు కట్టుబడి వృద్ధులకు వితంతువులకు 4000 రూపాయలు చేశారని అలాగే వికలాంగులకు దివ్యాంగులకు 6000 రూపాయలు చేశారని వారికి తెలియజేశారు 7వేల రూపాయలు ఇస్తారని ఎవరు ఊహించలేదన్నారు మొత్తం అరవింద్ లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది



అన్నారు ఎందుకు రాష్ట్ర ప్రజలందరి తరపున సీఎం చంద్రబాబు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఇరగంరెడ్డి.ప్రతాప్ రెడ్డి నంద్యాల.సుబ్బయ్య యాదవ్ ఇరగంరెడ్డి.ప్రసాద్ రెడ్డి నంద్యాల.రవి కోరా.చంద్రబాబులు రెడ్డి జన్నవరం.శివారెడ్డి గౌస్ గోవింద్.సుబ్బయ్యమిట్ట.హరిరెడ్డిశివారెడ్డి కమ్మ. నరసింహులుమీసాల.విజయ్‌మోహన్ కమలాపురం. పరుక్ అహ్మద్ పల్లె.గంగాధర్ పల్లె.గంగులయ్య సమీ మీసాల.విశ్వేశ్వర రావు బాబు నాగేంద్ర చిన్న వెంకటసుబ్బయ్య రమేష్ సుధాకర్ రాజు చిన్న పలువురుటిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు



# అమరావతి నిర్మాణం కోసం తన 7000రూపాయలు పెన్షన్ విరాళం



**పామిడి సూర్య వాస్తవం :** నారా చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో పింఛన్ 7000 రూపాయలు అందిస్తానని చెప్పాడు అందులో భాగంగానే ఇచ్చిన మాట కోసం సోమవారం.ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పెంపు భాగంగా గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరా తనయుడు లిగుమ్మనూరు ఈశ్వర.పామిడి పట్టణం నందు పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈసందర్భంగా 3వ వార్డు యువనాయకుడు పురుషోత్తం నాన్న. కూడా పెన్షన్ అందుకోవడం జరిగింది. ఈసందర్భంగా.పురుషోత్తం సూర్యనారాయణ తన 7000రూపాయల పెన్షన్ ను మన రాజధాని అమరావతి నిర్మాణం కోసం యువనాయకుడు గుమ్మనూరు ఈశ్వర్‌కి విరాళం అందించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ.మాట్లాడుతూ గత 5సంవత్సరాలనుండి మన రాజధాని ఏది అంటే సమాధానం చెప్పలేక సతమతమయ్యానని అందుకే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని తను తన కుమారుడు పురుషోత్తం పార్టీ కోసం శక్తికి మించి పని చేశామని ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అయ్యారని ధైర్యం తో అమరావతి నిర్మాణం పూర్తి చేయగల సామర్థ్యం ఉందని నమ్మకంతో మొదటి నెల పెన్షన్ డబ్బులు 7000అమరావతి నిర్మాణం కోసం ఇస్తున్నట్లు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు ఉమదేవిని సస్పెండ్ చేయాలి



**ఖాజీపేట సూర్య వాస్తవం :** మండల కేంద్రమైన ఖాజీపేట బాలికల ఉన్నత పాఠశాలలో 40 మంది విద్యార్థినీలకు ఫుడ్ పాయిజన్ అవటం జరిగిందని వారిని కడప రిమ్స్ హాస్పటల్ కి తరలించారని భారత విద్యార్థి సంఘం ఎస్ ఎఫ్ ఐ నాయకులు జిల్లా ఉపాధ్యక్షుడు మనోజ్ జిల్లా సహాయ కార్యదర్శి దుగ్గిరెడ్డి.రాజశేఖర్ రెడ్డి లు పేర్కొన్నారు అనంతరం సోమవారం రోజున కడప పట్టణంలో రిమ్స్ హాస్పిటల్‌కిఎస్ఎఫ్ఐ నాయకులు మనోజ్ రాజశేఖర్ రెడ్డి లు చేరుకుని ఫుడ్ పాయిజన్ జరిగిన విద్యార్థినీలను పరామర్శించి ఈ ఫుడ్ పాయిజన్ కు గల కారణాలపై వారు ఆరా తీశారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యకుడు మనోజ్జి ల్లా సహాయ కార్యదర్శి దుగ్గిరెడ్డి.రాజశేఖర్ రెడ్డి లు మాట్లాడు తూఖాజీపేట బాలికల ఉన్నత పాఠశాలలో మౌలిక సదుపాయాల కొరత మెండుగా ఉందని అక్కడ ఉన్నటువంటి సరైన నీరు లేకపోవడంతో ఫుడ్ పాయిజన్ అవడంతో వారిని రిమ్స్ హాస్పిటల్ కు తరలించడం జరిగిందని వారు వాపోయారు కావున, వెంటనే ఫుడ్ పాయిజన్ అయిన విద్యార్థినిలకు సరైన వైద్యం అందించాలని అలాగే అక్కడున్న ఖాజీపేట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు ఉమ దేవి విద్యార్థినిలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా ఉండడం చాలా అన్యాయం దుర్మార్గమని వెంటనే ఆమెను సస్పెండ్





చేయాలని , అదేవిదంగా గతంలో జిల్లా లోని ముద్దనూరు ప్రాంతంలో కూడా ఇలాగే ఫుడ్ పాయిజన్ జరిగిందని కావున ఫుడ్ పాయిజన్ లు ఎక్కడా కూడా మళ్లీ పునరావృతం కాకుండా చూడాలన్నారు , ఇలాంటివి జరగకుండా విద్య శాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని, ఖాజీపేట మండలంలో వైద్య సిబ్బంది అక్కడ ఉన్న పాఠశాలలో ఎటువంటి మెడికల్ క్యాంపెన్ పెట్టకపోవటంలో లోపం ఉంది, కాబట్టి జిల్లా విద్య శాఖ అధికారాలు సిబ్బంది పై దుష్టి పెట్టాలన్నారు , లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో సాయి సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు...

## జూలై 4న జరుగుతున్న విద్యా సంస్థల బంద్ ను జయప్రదం చేయండి

### ప్రధాన కార్యదర్శి డిఎం ఓబులేసు యాదవ్



**రాజంపేట టౌన్ సూర్య వాస్తవం :** విద్యారంగ సమస్యలు పరిష్కారము కోసం తలపెట్టిన కె.జి. టు పి.జి విద్యా సంస్థల బంద్ ను జయప్రదం చేయాలని గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిఎం ఓబులేసు యాదవ్, ఏ ఐ బి యస్ యస్ జిల్లా అధ్యక్షులు జగన్ నాయక్ పి ఎస్ ఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిపి నాగేంద్ర ఎన్ ఎన్ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రసన్నకుమార్ టిఆర్ఎస్ వైఫ్ జిల్లా అధ్యక్షులు రెడ్డి సాయి పిలుపునిచ్చారు .స్థానిక ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో బంద్ గోడపత్రాలు విడుదల చేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల నెట్ మరియు నీట్ పరీక్షలు వ్రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్ట పరిహారము చెల్లించాలన్నారు విద్యా సంవత్సరం ప్రారంభంలో నే సకాలములో పాఠ్య పుస్తకాలు, యూనిఫారం ఇవ్వాలన్నారు ఖాళీగా ఉన్న డి.ఇ.ఒ., డిప్యూటీ డి.ఇ.ఒ., యం.ఇ.ఒ. ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలన్నారు పాఠశాలల,సంక్షేమ వసతి గృహాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని, ప్రభుత్వ పాఠశాలల మూసివేత ఆపాలన్నారు విభజన చట్టములో చెప్పబడిన కడప ఉక్కు పరిశ్రమకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజి ప్రకటించాలని కోరుతూ. వీటి సాధన కోసం జూలై 4న తలపెట్టిన విద్యా సంస్థల బంద్కు యాజమాన్యం సహకరించాలని విద్యార్థి సంఘాల ఐక్యవేదిక తరుపున కోరుతున్నాము అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ వైఫ్ జిల్లా నాయకులు శ్రీకాంత్, పి ఎస్ ఎఫ్ నాయకులు ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## మల్టీనేషనల్ కంపెనీతో అన్నమాచార్య యూనివర్సిటీ ఎంఓయూ

### రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్ మల్లికార్జున రావు




**రాజంపేట సూర్యవాస్తవం :** బోయనపల్లిలోనిఅన్నమాచార్య యూనివర్సిటీ సోమవారం కాప్టియస్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, హైదరాబాదు కంపెనీతో ఎంఓయూ కుదుర్చుకున్నది. ఈ మేరకు ఒప్పందం పత్రాలపై సంతకాలు చేసినట్లు అన్నమాచార్య యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ఎన్మల్లికార్జునరావుతెలిపారు. ఈ సందర్భంగా కాప్టియస్ కంపెనీ సర్వీస్ హెడ్ హవీష్, శరత్ కుమార్ అల్లం, సీనియర్ లీడర్ కన్సల్టెంట్ ఉదయ్ కె, సీనియర్ ప్రాజెక్టు మేనేజర్, జి దినేష్ బాబు, టెక్నికల్ కన్సల్టెంట్ వారు కంపెనీ ప్రతినిధులగా విచ్చేశారు. అన్నమాచార్య యూని వర్సిటీ రిజిస్ట్రార్ మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం సాంకేతికబదిలీనిపెంచడం,విద్యార్థుల ఉద్యోగఅవకాశాలుపెంచడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వారు తెలియ జేశారు. హెడ్ ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ ఆఫీసర్‌సునీల్‌పట్నాయక్ఈఒప్పందంపై మాట్లాడుతూ ఇకపై ప్రతి ఏడాది ఈ కంపెనీ అన్నమాచార్య యూనివర్సిటీ నుంచి మెరిట్ స్టూడెం ట్స్ ను రూ. 5 లక్షల ప్యాకేజీతో ప్లేస్ మెంట్ డ్రైవ్ నిర్వహిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్న మాచార్య యూనివర్సిటీ టీపీఓ డాక్టర్ ఓ హేమకేశవులు, ప్లేస్‌మెంట్‌కో-ఆర్డినేటర్స్ పాల్గొ న్నారు.ఈఎంఓయూ మీదయూనివర్సిటీ యాజ మాన్యం,ఛాన్సలర్ డాక్టర్ చొప్పా గంగిరెడ్డి, ప్రోఛాన్స్ లర్ చొప్పా అభిషేక్ రెడ్డి, కళాశాల వైచ్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, అన్నమాచార్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## కాశి నాయనలో రూ 3.35కోట్ల పెన్షన్ పంపిణీ

**కాశి నాయన సూర్యవాస్తవం:** బద్వేల్ అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలోని శ్రీ అవధూత కాశి నాయన మండలంలోని 11గ్రామ పంచాయతీల లోని 5089మంది లబ్ది దారులకు రూ 3కోట్ల 35లక్షల 25వేల 500లుపెన్షన్లు సోమవారం పంపిణీ చేసినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో రంపాడు గ్రామపంచా యితీలోపాల్గొన్నబద్వేలు అసెంబ్లీ నియోజకవర్గం సమన్వయ కార్యకర్త రితీష్ కుమార్ రెడ్డి ఎన్నికల ప్రచారం లో ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చిన 20రోజులలోనే నెరవేర్చిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దే అన్నారు. ఈ కార్య క్రమం లో మండలంలోని టిడిపి, బిజేపి, జనసేన కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాజంపేట ఆర్డీవో ఎదుట పిడియస్‌యూ ఆధ్వర్యంలో నిరసన

### ఆర్డీవోకి వినతి పత్రం అందజేత

**రాజంపేట సూర్యవాస్తవం :** అనమ్మయ్య జిల్లా రాజంపేట పిడియస్ యూ ఆధ్వర్యంలో సోమవారం నాడు రాజంపేట ఆర్డీవో ఎదుట నిరసన తెలి ఆర్డీవోకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ప్రవేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సోమవారం నాడు పట్టణంలోనీ ఆర్జెడి గారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షుడు నేతి నాగేశ్వర మాట్లాడుతూ స్థానికంగా ఉన్నటువంటి ఈ ఒక పాఠశాలలో కూడా ఫీజుల చట్టాన్ని అమల పరచకుండా వాళ్లకు ఇష్టం వచ్చినటువంటి ఫీజులను విద్యార్థి తల్లిదండ్రుల నుండి దోచుకుంటున్నారని అంతేకాకుండా విద్యాశాఖ నిబంధనలను తుం గలోతొక్క రని పాఠశాల నిబంధనల ప్రకారం ఏ ఒక ప్రైవేట్ పాఠశాల కూడా లేదని రాజంపేటలో ఉన్నటువంటి అప్పర్ ప్రైమరీ పాఠశాలలలో విద్యార్థులు కనీసం కూర్చొని తినడానికి కూడా స్థలం మైదానం వంటివి లేనటువంటి పరిస్థితుల్లో ఉన్న మండల విద్యాశాఖ అధికారి మరియు జిల్లా విద్యాశాఖ అధికారులకు అన్ని వసతులు తమ దగ్గరే ఉన్నట్టు ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ తో ఫైల్స్ నమోదు చేస్తున్నారని ఈ విషయాన్ని పరిమాణంలో ఎంఈఓ ల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ కూడా ఏ ఒక పాఠశాలలో కనీసం తనిఖీ చేయనటువంటి దాఖలాలు ఉన్నాయని మేము ఇచ్చినటువంటి ఏ కంప్లైంట్ పై ఆయన విచారణకు పూనుకున్నట్టుగా లేదని ఆర్డిఓకి తెలియజేశారు.ఈ విషయాలన్నిటి పైన మేము చర్చించి అట్టి పాఠశాలల పైన ఆ విద్యాశాఖ అధికారుల పైన విచారణ సేపిస్తామని హామీ ఇచ్చారని ఆయన




అన్నారు. స్థానిక విద్య లయాలలో అదేవిధంగా స్థానిక మండల విద్యాశాఖ అధికారులు మార్పు రాకపోతే భవిష్యత్తులో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్ యూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ మండల కమిటీ సభ్యులు నాని, పవన్, చక్రవర్తి, సింహాచలం, కుపేంద్ర, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ వారపు సంత వేలంపాటకు ప్రకటన

**రామకుప్పం సూర్య వాస్తవం:** మండల కేంద్రమైన రామకుప్పం మేజర్ గ్రామ పంచాయతీకి చెందిన వారపు సంత దినసరి కూరగాయల మార్కెట్ మరియు ప్రైవేటు బస్సులు లారీలు ఆటోలు తదితరాలకు సంభందించి 2024 సంవత్సరానికి సంబంధించి వేలం పాటను ఈనెల 3వ తేదీన బుధవారం నిర్వహించడం జరుగుతుందని వేలం పాటలో ఆసక్తి ఉన్న వారు తమ ఆధార్ కార్డు తో పాటు సాల్వెన్సీ ఉన్న వారు లక్ష రూపాయల డిపాజిట్ అదేవిధంగా దినసరి కూరగాయల మార్కెట్ కు యభై వేలు ప్రైవేటు బస్సులు ఆటోలు సంభందించి లక్ష రూపాయలు మరియు పది అంగడి రూములకు 30 వేల రూపాయలు ఈ నెల మూడవ తేదీ లోపల పంచాయతీ కార్యాలయంలో చెల్లించి తమ పేరును నమోదు చేసుకోవాలని జిల్లా డీపీవో అధికారిణి శ్రీమతి లక్ష్మీ మరియు మండల పరిషత్తు అభ్యర్థి అధికారి ఈశ్వరన్న పంచాయతీ రాజ్ విస్తరణ అధికారి రాధాకృష్ణపంచాయతీ కార్యదర్శి వెంకట రవిప్రసాద్ పేర్కొన్నారు.

సూర్య వాస్తవం
మంగళవారం
2 జూలై 2024

# పేదవారి సంక్షేమం...సామాజిక భద్రతకే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

### రూ.7వేల ఎన్టీఆర్ భరోసా పింఛన్‌ను స్వయంగా పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ యం.అభిషిక్త్ కిషోర్



**లక్కిరెడ్డిపల్లె సూర్యవాస్తవం :** పేదవారి సంక్షేమం, సామాజిక భద్రత కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందిస్తోందని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ తెలిపారు.సోమవారం లక్కిరెడ్డిపల్లె మండలం అనంతపురం గ్రామం ఈడిగపల్లిలో లబ్ధిదారుల ఇంటి వద్ద జరుగుతున్న రూ.7 వేల ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ యం.అభిషిక్త్ కిషోర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆ గ్రామంలో ఉన్న పింఛను దారులు ఎంతమంది, ఇప్పటివరకు ఎంతమందికి పంపిణీ చేశారు, రసీదు తీసుకుంటున్నారా, పంపిణీలో లబ్ధిదారుల ఐరీష్ లేదా వేలిముద్రలు బాగా పడుతున్నాయా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు.అలాగే లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా కింద జూలై నెల పింఛను రూ. 4వేలు, ఏప్రిల్, మే, జూన్ నెల పింఛను పెంపు రూ. 3వేలు కలిపి మొత్తం రూ. 7వేలు పింఛను అందిందా అని ఆరా తీశారు.ఉదయం 6 గంటల నుంచే గ్రామంలో ఇళ్ల వద్దకు వచ్చి అధికారులు పింఛను అందిస్తున్నారని ఇచ్చిన మాట ప్రకారం నేడు పెంచిన పింఛన్ తో కలిపి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయడం పట్ల ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని లబ్ధిదారులు సంతోషంగా పేర్కొంటూ తమ హర్షాన్ని వెలిబుచ్చారు.ఈ సందర్భంగా గ్రామంలోని వి.జ్యోతికి వితంతు పెన్షన్, సి విశ్వనాథ్ కు వృద్ధాప్య పింఛను కింద రూ. 7వేలు చొప్పున లబ్ధిదారులకు కలెక్టర్ స్వయంగా పింఛను అందజేశారు.ఇకపై ప్రతినెల రూ. 4వేలు పింఛను అందజేస్తారని... ప్రభుత్వం అందజేస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ లబ్ధిదారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏపిడిసత్యనారాయణ,ఎంపీడీవో వెంకటరామిరెడ్డి, ఎక్స్ ఎంపీటీసీ, మండల ఇన్చార్జి మదన్ మోహన్, సచివాలయ మహిళా పోలీస్ రజని, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాబు మాట చెప్పితే తప్పరు

### టిడిపి వీరబల్లి మండలం. బీసీ నాయకుడు రవిశంకర్



**వీరబల్లి సూర్యవాస్తవం :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట చెబితే తప్పని ఎన్నికల సమయంలో వృద్ధులకు 4000 పింఛన్ తో పాటు మూడు నెలలకు అరియర్స్ కూడా ఇస్తానని మాట చెప్పడంతో గెలుపొందిన ఆయన నేడు వృద్ధులకు 7,000 పెన్షన్ పంపిణీ చేయడంగర్వించదగ్గవిషయంఅన్నారు. సోమవారం రాష్ట్రమంతా పింఛన్ల పంపిణీతో వృద్ధులు పండుగ చేసుకుంటున్నారు అన్నారు అంతేకాకుండా చంద్రబాబు నాయుడు మాట ఇస్తే తప్పకుండా చేస్తారని దీంతో టిడిపి నాయకులు కార్యకర్తలు కూడా ఆయన వెంట కున్నారంటే రాబోయే రోజుల్లో కూడా నాయకులు కార్యకర్తలు అండగా ఉండడమే కాకుండా ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరే విధంగా ఆయన నాయకత్వం వహిస్తారని అందుకోసమే రాష్ట్రంలో సునామీ లాగా విజయం సాధించారనీ అన్నారు. కార్యక్రమంలో సాయికృష్ణ జగదీష్ కార్యకర్తలు అభిమానులు ఉన్నారు

# తెలుగుదేశం పార్టీలోనే వృద్ధులకు పెద్ద పేట



**లక్కిరెడ్డిపల్లె సూర్య వాస్తవం :** తెలుగుదేశం ప్రభుత్వంలోని వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు పెద్దపీట వేశారని మాజీ ఎంపీటీసీ మదన్మోహన్ మండల నాయకుడు ఆరిపుల్ల, రాజంపేట పార్లమెంటరీ డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ షఫినాయక్ లు పేర్కొన్నారు.ఎన్టీఆర్ భరోసా పెంచిన కార్యక్రమం సోమవారం లక్కిరెడ్డిపల్లి లో ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొట్టమొదటిగా 1983లో స్వర్గీయ నందమూరి ఎన్టీ రామారావు అధికారంలో రాగానే పెన్షన్ విధానం వృద్ధులకు 30 రూపాయలతో మొదలుపెట్టి తర్వాత 2000 రూపాయలు పెంచి సరాసరి4000రూపాయలు వృద్ధులకు పెన్షన్ అందించిన ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ అని వారు కొనియాడారు. అంతేకా కుండా తెలుగుదేశంప్రభుత్వంఇచ్చిన హామీలను ప్రతి ఒక్కటి కచ్చితంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నెరవేరుస్తారని వారన్నారు. గతంలో 3000 రూపాయలతో ఉన్న 1000 రూపాయలు పెంచి మొత్తం జూలై నెల మొదటి వారంలో 7000 రూపాయలు వృద్ధులకు అందించిన ఘనత చంద్రబాబు నాయుడు దేనిని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముస్తాక్ ,మసూద్, జై చంద్రారెడ్డి, శ్రీరాములు, మల్లికార్జున గౌడ్ ,రవీంద్ర కాంట్రాక్టు వెంకటరామరాజు,వికలాంగులసంఘం నాయకుడు వెంకటరామ రాజు, నసీరుద్దీన్, అమీర్ పాల్గొన్నారు

# జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ కమిటీల పర్సన్-ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా మార్కెటింగ్ అధికారి టి. త్యాగరాజు



**అన్నమయ్య సూర్య వాస్తవం :** జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ కమిటీల పర్సన్-ఇన్చార్జిగా జిల్లా మార్కెటింగ్ అధికారి టి. త్యాగరాజు నేడు బాధ్యతలు స్వీకరించినట్లు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని వ్యవసాయ మార్కెట్ పాలకమండలి సభ్యులను ప్రభుత్వం రద్దు చేస్తూ జూన్28నఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. గతంలో జిల్లా నందలి రైల్వేకోడూరు, రాయచోటి, లక్కిరెడ్డిపల్లె, పీలేరు, అంగళ్లు వ్యవసాయ మార్కెట్ కమిటీల కాలపరిమితి ముగిసింది. అలాగే మదనపల్లె, రాజంపేట, వాల్మీకిపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు వ్యక్తిగత కారణాలతో ఇటీవల రాజీనామా చేశారు. పరిపాలన సౌలభ్యం కొరకు అన్నమయ్య జిల్లా నందలి రైల్వే కోడూరు, రాయచోటి, లక్కిరెడ్డిపల్లి, పీలేరు, అంగళ్ళు, మదనపల్లి, రాజంపేట, వాల్మీకిపురం 8 వ్యవసాయ మార్కెట్ కమిటీలకు పర్సన్-ఇన్చార్జిగా జిల్లా మార్కెటింగ్ అధికారి గారిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు సోమవారం టి. త్యాగరాజు పర్సన్-ఇంచార్జిగా బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్కెట్ కమిటీల లక్ష్యాలను చేరుకోవడానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా ఇంటింటికి పింఛన్ పంపిణీ

### పంపిన కార్యక్రమంలో పాల్గొన్న పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కేఈ.శ్యామ్ కుమార్



**పత్తికొండ సూర్య వాస్తవం :** పత్తికొండ జూలై 01 ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ లు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏవైతే ఉన్నాయో వాటిని అన్నిటిని దశలవారీగా అమలై విధంగా పాలను మొదలైందని జూలై 1వ తేదీన 7000 రూపాయలు పెన్షన్ కానుకను గ్రామ సచివాలయం అధికారులు,టిడిపి నాయకులు కలిసి ఇంటిదగ్గరకే వెలి పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించగా సోమవారం పత్తికొండ అసెంబ్లీ ఎమ్మెల్యే కేఈ.శ్యామ్ కుమార్ ఆద్వర్యంలో పత్తికొండ మండల పరిదిలోనే ముందుగా చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి కొణదల పవన్ కళ్యాణ్ లు చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి పింఛన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఆనంతరరం పట్టణంలో కొండగేరి,హెూసూరు పందికొన చందోలి చక్రాల పులికొండ కనకదిన్నె దూదెకొండ దేవనబండ తదితరు గ్రామాలతోపాటు, మద్దికేర,పెరవలి,తుగ్గలి , జొన్నగిరి,నందు పింఛన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.అదేవిధంగా ఎమ్మెల్యే కేఈ.శ్యాంబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జగన్ వెయ్యి రూపాయలును ఐదు సంవత్సరాలు పెంచడం జరిగింది మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఒకే సంవత్సరంలోనే 4000 పెంచారు అలాగే ముందు మూడు నెలల 3000 తో కలిపి 7000 పింఛన్ పంపిణీ చేయడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సాంబశివారెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు పి.రామానాయుడు, శ్రీధర్ రెడ్డి. నరసింహ చౌదరి.కృష్ణ.ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపా ధ్యక్షులు ముత్యాల తిరుపాలు, కొట్టాల రవి,బత్తిన లోక్ నాథ్,శ్రీనివాస్ గౌడ్,జూటూర్ ఈశ్వరప్ప, విజయ్ మోహన్ రెడ్డి,సోమ్లా నాయక్, బ్రహ్మయ్య,భాస్కర్, నాగేషు.చక్రాల రామానాయుడు. రామిరెడ్డి. మనోహర్, కాశినాథ్. గోవిందు.మహిళలు శాంతికుమారి, ఈరమ్మ. నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అవ్వాతాతల ముఖంలో చిరునవ్వు పండుగలా జరిగిన పింఛన్ల పంపిణీ



**బద్వేల్ (సూర్యవాస్తవం):** ఆంధ్రప్రదేశ్ ఎన్డీయే కూటమి ప్రభు త్వము ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటకు కట్టుబడి 7వేల రూపాయలు జూలై 1వతారీకున ఉద్యోగులద్వారా పంపిణీ చేయించడంతో అవ్వాతా తల ముఖంలో చిరునవ్వులు పూయిం చారని,తెలుగు దేశంపార్టీ మాజీ ఎమ్మెల్యే విజయమ్మపేర్కొన్నారు బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని కోటవీధి గోపవరం మండలంలో భూమిరెడ్డిపల్లి సంఘసముద్రం గోపవరం బేతాయపల్లి రాసాయిపేటలలోఎన్టీఆర్ భరోసాపెన్షన్ పంపిణీకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వములో రాష్ట్రవ్యాప్తముగా అవ్వాతాతలకు 7వేలరూపాయ లు ఇచ్చిన మాట ప్రకారము రాష్ట్ర వ్యాప్తముగా పండుగలాగా పంపిణీ చేపట్టడము జరిగిందన్నారు.ఇందు లో భాగముగా ఎవరినీ పలుకరించి నాముఖంలో చిరునవ్వులుచిందిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కిరుణపడిఉంటా మంటున్నారు.గత ప్రభుత్వం 5 సంవత్సరాలకు 250 రూపా యలుపెంచారని చంద్రబాబు నాయుడు మ్యానిఫెస్టోలో చెప్పినట్లు ఏప్రిల్ మాసం నుండి వెయ్యి రూపాయల వంతున జూలై కి మొత్తం 7 వేల రూపాయల దివ్యాంగులకు 6000 రూపాయలు పించను కిడ్నీ లివర్ సంబంధిత వ్యాధులతో బాధపడే వారికి 10000 రూపాయలు పించను పూర్తిగా అంగవైకల్యానికి మంచానికే పరిమితంగా ఉన్నవారికి 15 వేల రూపాయలును అందించి అందరి మదిలో నిలిచిపోయారన్నారు.పేదలకు అన్నివిధాల సహాయం చేసి వారి అభివృద్ధికి బాటలు వేస్తామన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి జడ్పిటిసి కలువాయి జయరామిరెడ్డి వై ఎస్ ఎంపీపీ రామ్మోహన్ రెడ్డి కాల్వపల్లి సర్పంచ్ శ్రీనివాసులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి భూమిరెడ్డి పల్లె బివి రమణారెడ్డి గోపవరం రామసుబ్బారెడ్డి సెంటయ్య బాల చెన్నయ్య శివారెడ్డి సుబ్బరాయుడు జనసేన సమన్వయకర్త రమేష్ బాసవి శ్రీనివాసులు జనసేన బిజెపి నాయకులుతదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో కోరిన వారికి పింఛన్లను అందజేస్తున్న బినామీలు

**రైల్వే కోడూరు (సూర్యవాస్తవం):** రైల్వే కోడూరు మండలంలోని కొంతమంది వాలంటీర్ల ముసుగులో కొంతమందికి వయసుతో నిమిత్తం లేకుండా ఒకే ఇంట్లో భార్య, భర్తకు , రెండు తోపాటు బోగస్ సర్టిఫికెట్లు సృష్టించిఅర్హులుకానివారికికూడాపింఛన్లనుఅందజేస్తున్నారని ప్రాంతాలలో ఒక చర్చ జరుగుతుంది. ముఖ్యంగా గతంలో పనిచేసిన కొంతమంది తీసుకొని బినామీ సర్టిఫికెట్ల సృష్టించి వందలాది మందికి పింఛన్లను ఇస్తున్నారని దీనిపై విచారణ చేపట్టాలని గ్రామాలలోని కొంతమంది ఫిర్యాదు చేస్తున్నారు. అర్హత లేకుండా కొంతమంది అక్రమ సంపాదన కోసం దొంగ సర్టిఫికెట్లు , నిమిత్తము లేకుండా బోగస్ సర్టిఫికెట్లతో పూర్తిస్థాయిలో వేలాది రూపాయలు పెన్షన్ల రూపంలో తీసుకుంటున్నారని కొంతమంది బహిరంగంగా విమర్శిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ రాష్ట్ర ప్రభుత్వంఆర్థికంగావెనకబడినసందర్భంలోఎటువంటి అక్రమ పింఛన్దారుల ఆటలు కట్టించాలని రైల్వే కోడూరు పట్టణంలో చర్చ జరుగుతోంది.

# జన చైతన్య నగర్ ఎల్బీనగర్‌లలో ఫించన్లు పంపిణీ

– జనసేన పార్టీ ఇంచార్జ్ సాకే మురళీకృష్ణ



**నార్పల సూర్యవాస్తవం:** తెలుగుదేశం పార్టీ ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్, శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశానుసారం శింగనమల నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ సాకే మురళీ కృష్ణ ఆధ్వర్యంలో జూలై ఒకటో తారీకు తెల్లవారుజామున 6 గంటలకుజనచైతన్య నగర్ ఎల్బీనగర్ లలో పింఛన్ల పంపిణీ చేశారు.సోమవారం సచివాలయం సిబ్బంది, తెలుగుదేశం నాయకులు, జనసేన నాయకులు ప్రజలు కలిసి సీఎం చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటోలకు పాలాభిషేకం నిర్వహించారు. అర్హులైన ప్రతి పింఛన్ల ఇంటికి వెళ్లి సచివాలయం సిబ్బందితో కూటమి పార్టీ నాయకులు రూ 7000 నగదు అందజేశారు. (ఏప్రిల్, మే ,జూన్, ఒక్కో నెలకు ?1000 చొప్పున జూలై నెలలో 4వేల తో కలిపి ఒక్కొక్కరికి రూ 7000) పంపిణీ చేశారు. ప్రతి ఇంటికి వెళ్తుంటే ప్రజల నుంచి భారీ స్పందన లభిస్తోందన్నారు.సీఎం, చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పెద్దలు చెప్పిన మాట నిలబెట్టుకోవడంలో మన ముఖ్యమంత్రివర్యులకి ఉప ముఖ్య మంత్రి వర్యులకి సాధ్యమవుతుందని పింఛను దారులు తమ ఆనందాన్ని తెలియజేస్తున్నారు రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే కూటమి తోనే సాధ్యమని చెప్తున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సాకే మురళీ కృష్ణ టిడిపి అనంతపురం జిల్లా తెలుగు మహిళా నాయకురాలు అంచల రంగమ్మ జేస్పి మండల ప్రధాన కార్యదర్శి అరటి తాహిర్, టిడిపి నాయకులు మొహమ్మద్ రఫీ ,నార్పల వలి యువవ నాయకులు మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త బోయినపల్లి ఎస్ జె ఎస్ ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్పెల్ 3 టీచ్ టూల్ ట్రైనింగ్

పాల్గొన్న ఆర్జేడీ రాఘవ రెడ్డి






**రాజంపేట సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం కొత్త బోయినపల్లి ఎస్ జె ఎస్ ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్పెల్ 3 టీచ్ టూల్ ట్రైనింగ్ కార్యక్రమం మొదలైంది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా ఆర్జేడీ రాఘవ రెడ్డి పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు భారతి, రాజంపేట, పుల్లంపేట మండల విద్యాశాఖధికారులు రఘునాధ రాజు,చక్రధర్ రాజు తదితరులు ఆధ్వర్యం వహించారు. ఉదయము 9 గంటలకు నుచి జరిగిన ఈ నాన్ రెసిడెన్షియల్ ట్రైనింగ్ లో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయు లకు అబ్జర్వర్లుగా వారి విధి నిర్వహణలో ఎలా తరగతి గదిలో ఉపాధ్యాయులు బోధించే బోధనా అంశాలను పరిశీలించాలి అనే అంశంపై,అదే విధంగా అనంతరం వారి యొక్క పనితీరును ఎలా నివేదించాలి అనే అంశంపై ఈ శిక్షణ కార్యక్రమంలో తెలియజేశారు.ఈ ట్రైనింగ్ కార్యక్రమం జూలై ఒకటవ తేదీ నుంచి తొమ్మిది రోజులు పాటు రాయచోటి గవర్నమెంట్ డైట్ కాలేజీలో, రాజంపేట కొత్త బోయినపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో, మదనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు సిఆర్పిల ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. కాగా ఈ సందర్భంగా ఆర్జేడీ రాఘవ రెడ్డి ని బోయిన పల్లె హై స్కూల్ ఉపాద్యాయుల బృందం శాలువాతో సత్కరించారు.

## వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ వైద్యులకు సన్మానం



**రైల్వే కోడూరు (సూర్యవాస్తవం) :** రైల్వే కోడూరు పట్టణంలో వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యులనుశాలువాతోపూలమాలలుతోఘనంగా సన్మానించారు. సోమవారం డాక్టర్ బ్రహ్మ కుమారి, డాక్టర్ సాయి ని రైల్వే కోడూరు గ్రామపంచాయతీ సర్పంచ్ బుడిగి శివయ్య, ఏపీ టూరిజం మాజీ డైరెక్టర్, వైసీపీ పట్టణ కన్వీనర్‌సిహెచ్. రమేష్ బాబు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ రత్తయ్య, వార్డు మెంబర్ ఆజాద్ పాల్గొన్నారు.

## ఘనంగా బి.సత్యనారాయణ పుట్టినరోజు వేడుకలు



**కడప సూర్య వాస్తవం :** కడప నగరంలో కొత్త రిమ్స్ ఆవరణం లో సత్య నారాయణ గ్రూప్స్ ఆఫ్ కంపెనీస్ బనవాసి సత్యనారాయణ పుట్టినరోజు సందర్భంగాఅక్కడఉన్న పేద వాళ్లకు 150 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎన్నారై ఆన్సర్ భాష సత్యనారాయణ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ స్టాఫ్ మరియు ప్రజా ప్రతినిధులు అలాగే కోఆపరేటివ్ కాలనీలో ఉన్న ఆయన కార్యాలయంలో 10 కేజీ కేకు కట్ చేసి పుట్టినరోజు ఘనంగా జరిగింది.ఆయనకుకార్యాలయందగ్గరసిబ్బందిఘనంగాస్వాగతం పలికారు.

## దయార్థ్ర హృదయుడు మా బాబు : పంతగాని



**రైల్వేకోడూరు( సూర్యవాస్తవం) :** రాష్ట్రంలో నిరుపేదలకు పింఛన్ పథకం ద్వారా 7వేల రూపాయలను అందజేయడంలో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కిందని రైల్వేకోడూరు టిడిపి నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ అన్నారు. సోమవారం రైల్వే కోడూరులోని ఆయన కార్యాలయంలో పింఛన్ సందర్భంగా అభిమానులకు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలలో అమలు చేయడానికి సకల విధాల పని చేయడంలో నారా చంద్రబాబునాయుడు కు సాటి లేరని అన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో సంక్షేమ పాలన సురక్ష పాలన అనే పదాలకు నిదర్శనం చంద్రబాబు అని అన్నారు. రైల్వే కోడూరులో వృద్ధులు పింఛన్ తీసుకున్న సందర్భంలో చంద్రబాబును అభిమానంతో వృద్ధులు ప్రశంసిస్తున్నారని ఇవన్నీ చంద్రబాబుకు ఆశీర్వచనాలని అన్నారు. చంద్రబాబు ఎన్నికలలో ఇచ్చిన హామీలు ఆర్థిక బడ్జెట్ సక్రమంగా లేకపోయినా సంపదను సృష్టించి ప్రజలకు సేవ చేయడంలో చంద్రబాబు మొదటి వారని ఆయన చేస్తున్న పరిపాలన రాష్ట్ర ప్రజలకు సుభిక్షమని ఆయన ప్రతినిత్యం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వరుని వేడుకున్నట్లు పంతగాని నరసింహ ప్రసాద్ పేర్కొన్నారు

## అటహాసంగా జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం

**ఖాజీపేట సూర్య వాస్తవం :** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున మండల కేంద్రమైన ఖాజీపేట అగ్రహారం లో మాజీ మంత్రివర్యులు డాక్టర్ డిఎల్ రవీంద్ర రెడ్డి , మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ లు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ వారి చేతుల మీదుగా లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఖాజీపేట ఎంపీడీవో సుమిత్రమ్మ తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి తోపాటు పలువురు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు




## పూతలపట్టు నియోజవర్గంలో 59,216 మంది లబ్ధిదారులు. 38 కోట్ల 34 లక్షల పంపిణీ

**పూతలపట్టు సూర్య వాస్తవం:** పూతలపట్టు నియోజకవర్గం,పూతలపట్టు మండలం పేటమిట్ట గ్రామంలో పింఛన్ల పంపిణీ జూలై 1న సోమవారం మొదటి రోజు కార్యక్రమం ఒక పండుగ వాతావరణంలా నిర్వహించారు.పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పూతలపట్టు స్థానిక ఎమ్మెల్యే మురళి మోహన్ కలసి లబ్ధిదారులకు పింఛన్ల నగదును పంపిణీ చేశారు. సర్వర్ల ప్రాబ్లంతో కొంత ఆలస్యమైనా పెన్షన్ల నగదు పంపిణీ లబ్ధిదారులకు సచివాలయ సిబ్బంది అందజేశారు.పూతలపట్టు నియోజవర్గంలో 59,216 మంది లబ్ధిదారులకు38కోట్ల34 లక్షలు నగదును పంపిణీ చేశారు.చిత్తూరు జిల్లాలోనే ఎక్కువ మంది లబ్ధిదారులు పూతలపట్టు నియోజకవర్గంలో ఉన్నట్లు గుర్తించారు.38 కోట్ల 34 లక్షలుఎక్కువమొత్తంనగదుఅందించడంకూడామొదటిస్థానం పూతలపట్టు నియోజకవర్గానికి దక్కుతుందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళి మోహన్ తెలిపారు.



## పురిగుడిసెలో పురుడు పోసుకున్న పెంచిన ఫించన్

సీఎం చంద్ర బాబు పాలనకు ఆదర్శం:ఆలం నరసా నాయుడు



**నార్పల సూర్య వాస్తవం:** ప్రజలకు సంక్షేమ పాలనలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెంచిన పింఛన్ల పురిగుడిసేలో నివసించే వారికి స్వయానా సీఎం చంద్రబాబు వెళ్లి అందించడం ఆయన పాలనకు నిదర్శనమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఆలం నరసా నాయుడు ప్రశంసించారు.సోమవారం నార్పల మండలం లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ద్విసభ్య కమిటి సభ్యులు ఆలం నరసానాయుడు పాల్గొని పంపిణీ చేయడం తోపాటు నియోజకవర్గంలో పంపిణీ విధానంను పర్యవేక్షించారు.

# కోలాహలంగా పెన్షన్ పంపిణీ కార్యక్రమం




## అంతర్రాష్ట్ర సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్సీ

**కుప్పం, సూర్యవాస్తవం:** కుప్పం నుంచి తమిళనాడు రాష్ట్రం బరుగూరుకు కుప్పం ఆర్టీసీ డిపో నుంచి బస్సు సర్వీసును టిడిపి నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ప్రారంభించారు. సోమవారం మండల పరిధిలోని కూసూరు, గ్రామంలో ఆర్టీసీ సర్వీసులు ప్రారంభించి, స్వయంగా ఆయనే బస్సును నడిపి స్థానిక ప్రజలను ఉత్సాహపరిచారు. గత ప్రభుత్వంలో ఆగిన బస్సు సర్వీసులను పునః ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ గారు పేర్కొన్నారు. మరిన్ని బస్సు సర్వీసులను పెంచనున్నట్లు ఆయన తెలిపారు.

## ఇంటింటికి పండుగ వాతావరణంలో చంద్రన్న మొదటి పెన్షన్ కానుక కార్యక్రమం.




**బంగారుపాళ్యం సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజవర్గం బంగారుపాళ్యం మండలం లక్ష్మీపురం గ్రామంలో సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన చంద్రన్న మొదటి కానుక పెన్షన్ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించి, పెన్షన్ లబ్ధిదారులకు సచివాలయ సిబ్బంది ద్వారా టిడిపి నాయకులు వారి ఇళ్ల వద్దకు వెళ్లి సంతృప్తికరంగా అందజేశారు. పెన్షన్ పొందిన వారిలో చాలామంది సంతృప్తి వ్యక్తం చేశారు. టిడిపి పార్టీ పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పెన్షన్ లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కేఎన్ రామ్మూర్తి నాయుడు, ఎత్తి రాజులునాయుడు, గజపతి, రుషికేశవులు, పరశురాం, యువ నాయకులు రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల కొత్త పెన్షన్ పంపిణీ

**గుంతకల్, ( సూర్య వాస్తవం)** గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలోఎన్డీఏ కూటమిలో భాగంగా సోమవారం తెలుగుదేశం ప్రభుత్వం పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, బిజెపి నాయకులు పాల్గొని ఇంటింటికి వెళ్లి సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి వయోవృద్ధులకు వికలాంగులకు పెన్షన్ పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో 17వ వార్డు ఇంచార్జ్ టిడిపి ఇన్చార్జ్ ప్రతాప్ రెడ్డి ,మునయ్య బిజెపి ఇన్చార్జ్ వన గొంది విజయలక్ష్మి, వన గుంది కిరణ్, సచివాలయం సిబ్బంది షాజీ భాను, శ్రీనివాసులు మరియు టిడిపి నాయకులు కదిరప్ప, బిజెపి నాయకులు పాల్గొన్నారు






**శాంతి పురం, సూర్య వాస్తవం:**ప్రజా కంటక పాలన నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు విముక్తి కలిగించిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో నిర్వహిస్తున్న సామాజిక పెన్షన్లు పంపిణీ కార్యక్రమం పై కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నేతలు పలు వ్యాఖ్యలు చేశారు. శాంతిపురం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ గోని వారి శ్రీనివాసులు కుప్పం నియోజకవర్గ ఇన్చార్జ్ పిఎస్ మునిరత్నం లు మాట్లాడుతూ నరకాసురుని అంతం తర్వాత జరుపుకునే దీపావళి పండుగలా ప్రజలు సామాజిక పెన్షన్ల పండుగ జరుగుతోందని వ్యాఖ్యానించారు. కుప్పం నియోజకవర్గ ఇన్చార్జ్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో పార్టీ కార్యకర్తల నుంచి అధినేత వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, టిడిపి నేతలు కార్యకర్తలు పట్ల దుర్మార్గంగా ప్రవర్తించారని అన్నారు ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మాకు బాధ్యతలు పెరిగాయని చెప్పారు. పరిపాలన అభివృద్ధి సంక్షేమం ప్రభుత్వం నడపడానికి ముఖ్య ఆయుధాలను వాటిని విస్మరించిన వారికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఇండియా కూటమి విజయంతో గత చరిత్రలన్నీ తిరగరాసామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో అనేక తోకలు నేరాలు అవినీతికి పాల్పడిన అధికారులు అందరూ ఇప్పుడు స్వచ్ఛందంగా రాజీనామా చేసి వెళ్ళిపోతున్నారని తెలిపారు. వారి మనస్సాక్షి తాము తప్పు చేశామని చెప్పడంతోనే ఈ పని చేస్తున్నారని వ్యాఖ్యానించారు. భ్రష్టు పట్టిన ఆంధ్ర ప్రదేశ్ పాలనను నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి లేదంటే భవిష్యత్తు ఉండదని తెలిపారు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది సంపదను పేదలకు పెంచాలని స్పష్టం చేశారు అందులో భాగంగా కుప్పం ఓ ప్రయోగశాలుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్చేస్తున్నారని తెలిపారు మారుమూల నియోజకవర్గాన్ని ప్రపంచమటంలో పెట్టిన ఘనత నారా చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒక మేనిఫెస్టో కుప్పం కోసమే ఒక మేనిఫెస్టోను తయారుచేసి సంపూర్ణంగా వాటి అమలుకు కృషి చేస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు గ్రామ వికాస పత్రంలో కనబరిచిన పనులను శాఖల వారిగా పూర్తి చేస్తామన్నారు ప్రజా అవసరాలను తీర్చడంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ముందు ఉంటుందని ఇప్పుడు ప్రభుత్వం అందజేస్తున్న పింఛను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు అలాగే ఇచ్చిన మాట ప్రకారం రాళ్ళబుదుగురు మల్లనూరు మండలాలను చేయడానికి ప్రభుత్వం ముందుకు రావడం హర్షణీయమన్నా డు అంతేకాకుండా గతంలో ఉన్న సందిగ్ధతను దూరం చేస్తూ రెవెన్యూ గ్రామాన్ని, గ్రామపంచాయతీల మధ్య ఉన్న సారూప్యతను ముఖ్యమంత్రి చంద్రబాబు కు, జిల్లా కలెక్టర్కు తెలియజేస్తామన్నారు అలాగే రాష్ట్ర వ్యాప్తంగా 65,18,496 మందికి పింఛన్లను పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. కుప్పం నియోజకవర్గంలో ఐదు కోట్ల 58 లక్షల 86 వేల రూపాయల పెన్షన్ నిధులను పంపిణీ చేస్తున్నట్టు ఆయన తెలిపారు గతంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేసినట్టు తమ ప్రభుత్వంలో కక్ష సాధింపు ధోరణి ఉండదని పాత్రికేయులు అడిగిన ప్రశ్నకు సమాధానం గా చెప్పారు. అలాగే నిధుల దుర్వినియోగంపై తప్పకుండా విచారణ చేయిస్తామని అడ్డగోలుగా చేసిన పింఛన్ల వ్యవహారంపై తాము విచారణ జరిపి అవినీతిని వెలికి తీస్తామన్నారు. కానీ అర్హులైన వారికి ప్రభుత్వ నిబంధనలు ప్రకారం తప్పకుండా పింఛను మంజూరుకు కృషి చేస్తామన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఓనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తూ అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలను పూర్తిస్థాయి రాములు చేస్తామన్నారు కుప్పం నియోజకవర్గంలో కృషి విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని అలాగే నాలుగు మండలాలను కలుపుతూ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు తెలిపారు. 1983లో నందమూరి తారకరామారావు ముఖ్యమంత్రి అయిన తర్వాత పేద ప్రజలకు 35 రూపాయల పింఛను అందించే ప్రయత్నం చేశారని ఆనాటి నుండి ఈనాటి వరకు ప్రజలకు పింఛన్ పెంపు చేస్తూ వస్తున్నది కేవలం తెలుగుదేశం పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. కుప్పంలో విద్యాపరంగా విద్యార్థుల సౌకర్యార్థం ట్రిపుల్ ఐటి నిర్మాణానికి కూడా కృషి చేస్తామని ఆయన ఓ ప్రశ్నకు సమాధానం చెప్పారు. ఏప్రిల్ నెల నుంచి జూన్ వరకు శ్రీ ప్రభుత్వం చెప్పిన 3000 పెన్షన్తో పాటు వేయి రూపాయలు కలిపి ?4,000గా అందజేస్తున్నామని అది ఈ జూలై 1 తేదీన ప్రతి ఒక్కరికి 7000 రూపాయల రూపంలో అందించనున్నట్లు తెలిపారు. చివరగా ఇచ్చిన హామీలను మాట తప్పకుండా నిలబెట్టుకుని యాజమాన్యం పొందడానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు భాష్యం విశ్వనాథ్ నాయుడు, మాజీ మండల అధ్యక్షుడు ఈ జనార్దన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి పివి నాగరాజు, మాజీ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ మణి ,మాజీ వైస్ ఎంపీపీ నందిగం ఉదయ్ కుమార్, నేతలు ఉయ్యాల జయరాం రెడ్డి, లెక్కల నాగభూషణం రెడ్డి, మాజీ ఏఎంసి సభ్యుడు నాగరాజు, శివశంకర్, రాజారెడ్డి, నాగరాజు, రాజేంద్ర,బాలు, రమేష్ గబ్బర్ సింగ్ శివ,రవి, దుబాయ్ గౌడు, ఎల్. మురుగన్, మహిళా నేతలు అనసూయ, చంద్రకళ, సుగుణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

### కోలాహలంగా పెన్షన్ పంపిణీ కార్యక్రమం

కుప్పం నియోజకవర్గంలోని నాలుగు మండలాలలో తెలుగుదేశం పార్టీ నేతలు కోలాహలంగా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గుడు పల్లి, శాంతిపురం, రామకుప్పం, కుప్పం మండలాలలో, ఆ పార్టీ నేతలు ఉదయం 6 గంటల నుంచి సచివాలయం ఉద్యోగులతో కలిసి దేవాలయాల్లో పూజ చేసి పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కుప్పం నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ పిఎస్ మునిరత్నం మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, నాలుగు మండలాల అధ్యక్షులు విశ్వనాథ నాయుడు టి ఎం బాబు నాయుడు రాజ్కుమార్ ఆనంద్ రెడ్డి, కార్యకర్తల నేతృత్వంలో ఈ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.





# గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి



**బంగారుపాళ్యం సూర్య వాస్తవం:** బంగారుపాళ్యం మండలంలో ఆదివారం రాత్రి 10:30 గంటలకు జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏ. గొల్లపల్లి గ్రామానికి చెందిన వి.బాలాజీ(30) మృతి చెందారు.39 9507 టు వీలర్ లో సొంత పనిపై బంగారుపాళ్యం వెళ్లి తిరుగు ప్రయాణంలో వంకమిట్ట గ్రామం వద్ద గుర్తుతెలియనివాహనంఢీకొనిబలమైన గాయాలు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. బాలాజీ సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్నట్లు తెలిపారు. ఎస్ఐ మల్లికార్జున్కేసునమోదుచేసిదర్యాప్తు చేస్తున్నారు.

# ప్రాథమిక ఆరోగ్యకేంద్రం తరలించాలని కలెక్టర్‌కు వినతి



**గాలివీడు సూర్య న్యూస్:**రోగుల సౌకర్యార్థం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని గేటు నాలుగురోడ్ల కూడలి వద్దకు తరలించాలని సీపీఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనువాసులు జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ ను కలసి వినతిపత్రం సమర్పించారు. సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ ను కలసి ప్రభుత్వ ఆసుపత్రి ఊరికి దూరంగా ఉండటం వలన రోగులు పడుతున్న ఇబ్బందులు గురించి వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ పశు వైద్యశాలను ఊరి మాధ్యలో ఉంచి ప్రజా వైద్యశాలను మాత్రం ఊరికి చివర జనసంచారం లేని స్మశాన వాటిక వద్ద నిర్మించడం వల్ల ప్రభుత్వ వైద్యం నిరుపేదలకు అందకుండా పోతోందన్నారు.ప్రాథమిక,అత్యవసర వైద్యసేవల నిమిత్తం అంత దూరం ఆటోలో వెళ్లలేక పట్టణంలోని ఆర్ఎంపీ వైద్యులను ఆశ్రయించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో ప్రభుత్వ ఆసుపత్రి ఉన్నచోటే గేటు నాలుగురోడ్ల కూడలివద్ద కొనసాగేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# వయోవృద్ధుల కొత్త పెన్షన్ పంపిణీ

**గుంతకల్ ప్రతినిధి (సూర్యవాస్తవం):** గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలోఎన్డీఏ కూటమిలో భాగంగా సోమవారం తెలుగుదేశం ప్రభుత్వం పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో తెలుగు దేశం నాయకులు, బిజెపి నాయకులు పాల్గొని ఇంటింటికి వెళ్లి సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి వయోవృద్ధులకు వికలాంగులకు పెన్షన్ పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో 17వ వార్డు ఇంచార్జ్ టిడిపి ఇన్చార్జ ప్రతాప్ రెడ్డి ,మునయ్య బిజెపి ఇన్చార్జ్ వన గొంది విజయలక్ష్మి, వన గుంది కిరణ్, సచివాలయం సిబ్బంది షాజీ భాను, శ్రీనివాసులు మరియు టిడిపి నాయకులు కదిరప్ప, బిజెపి నాయకులు పాల్గొన్నారు



# పండుగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ

కడప ఎమ్మెల్యే ఆర్.మాధవిరెడ్డి



**కడప బ్యూరో సూర్యవాస్తవం :** తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుంచే ఎన్నికల హామీల అమలుకుశ్రీకారం చుట్టింది. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం రాష్ట్రంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు చెప్పినట్లే 4వేలకు పెన్షన్ పెంచి ఇవ్వడంతో పాటు ఏప్రిల్, మే, జూన్ మాసాలకు 1000 చొప్పున పెంచి నేడు ఒకేసారి రూ:7 వేల రూపాయలు లబ్ధిదారులకు ఇవ్వడంతో అవ్వాతాతల్లో సర్వత్రా ఆనందం వ్యక్తం అవుతోంది. సోమవారం ఉదయం 6 గంటలకే పింఛన్ల పంపిణీ కార్యక్రమం మొదలైంది. కడప నగరంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ పండుగలా ప్రారంభమైంది. ఎమ్మెల్యే ఆర్. మాధవిరెడ్డి ఉదయం ఆరు గంటలకే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. 49వ డివిజన్ అలంఖాన్ పల్లి లోని గంగమ్మ గుడి వద్ద నగరపాలక సంస్థ కమిష నర్ జి. సూర్య సాయిప్రవీణ్ చంద్, కడప పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు ఆర్ శ్రీనివాసరెడ్డి తో కలిసి పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం గోకుల్ లాడ్జి సెంటర్, శివానందపురం సరోజినగర్ సచివాలయం దగ్గర ఏర్పాటు చేసిన కార్యక్రమా లలో లబ్ధిదారులకు 7 వేలు చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రంలో సుపరిపాలన ప్రారంభమైం దని, ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవ్వ తాతలకు పెంచిన పింఛన్ ఇవ్వడం చారిత్రకమన్నారు. నగరంలో పెద్ద ఎత్తున పింఛన్ల పంపిణీకార్యక్రమం సాగుతోందన్నారు. వాలంటీర్లు సచివాలయ సిబ్బంది, టీడీపీ నాయకులు పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.

# నీట్ పరీక్ష ఫలితాలపై సమగ్ర విచారణ జరపాలి

ఎన్‌టిఏను రద్దు చేయాలి - కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి

నీట్ పేపర్ లీకేజ్ పై రాష్ట్ర సీఎం స్పందించాలి - పీడీఎస్ యూ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి జి వీరేంద్ర ప్రసాద్




**అనంతపురం సూర్యవాస్తవం :** దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్‌కళాశాలల్లో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష నిర్వహణ, ఫలితాలపై సమగ్ర విచారణ జరపాలని, కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డీ ఎస్ యూ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈ.భూషణం, కె.భాస్కర్ డిమాండ్ చేశారు. అనంతపురం పట్టణంలో రైల్వే స్టేషన్ నుండి టవర్ క్లాక్ వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేయడం జరిగింది. ఈ ధర్నాకు జిల్లా అధ్యక్షులు ఉమేష్ నాయక్ అధ్యక్షత వహించగా రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈ.భూషణం, కె.భాస్కర్ మాట్లాడుతూ నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్, దేశ వ్యాప్తంగా వైద్యవిద్యా కోర్సులు చదవాలనుకునే 24 లక్షల మంది విద్యార్థులు మే 5న ప్రవేశ పరీక్ష రాసారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నీట్ యూజీ- 2024 పరీక్ష నిర్వహణ సక్రమంగా నిర్వహించకపోవడం వలన విద్యార్థులు తీవ్ర ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు.మార్కుల్లో అవకతవకలు విడుదల చేసిన ఫలితాలలో 67 మంది విద్యార్థులకు ఫస్ట్ ర్యాంక్ రావడం వారిలో ఎనిమిది మందిది ఒకే కేంద్రం కావడం గమనార్హం అని అన్నారు. నీట్-24 ఫలితాలు రావడం చాలా విచిత్రంగా ఉందని అన్నారు. జూన్ 14న పరీక్ష ఫలితాలు విడుదల చేయాలి కానీ హఠాత్తుగా లోక్ సభ ఫలితాలు వెలబడిన రోజు జూన్ 4న ఫలితాలు విడుదల చేయడం యావత్ దేశ మొత్తం మీడియా దృష్టి అంతా లోక్సభ ఎన్నికల్లో ఉంటే %చీూా% నిర్వహించిన నీటి ఫలితాలు అక్రమాలు కప్పి పెట్టే ఉద్దేశంతో ఇలా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షలాదిమంది విద్యార్థులు తల్లిదండ్రులు దిగ్భ్రాంతికి గురయ్యారని అన్నారు. దేశవ్యాప్తంగా 4750 పరీక్ష కేంద్రాలలో పరీక్షలు సజావుగా నిర్వహించినట్లు చెప్పడం కేవలం 6 కేంద్రాల్లో మాత్రమే సమస్య వచ్చిందని చెప్పడం చాలా దుర్మార్గమని అన్నారు. చాలా పరీక్ష కేంద్రాల్లో లాంగ్వేజ్, కొంతమంది విద్యార్థులకు వేరే ప్రశ్న పత్రం రావడం జరిగిందని అన్నారు. నీట్ పరీక్ష విషయంలో లీకేజి,ప్యాకేజీలను అరికట్టి పరీక్షలు పగడ్బందిగా నిర్వహించనీ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. అదేవిధంగా అభ్యర్థులకు భరోసా కల్పించాలనీ అన్నారు. నీట్ పరీక్ష లీకేజీ పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీఎం స్పందించాలని డిమాండ్ చేశారు.తక్షణమే నీట్ పరీక్ష రాసిన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని విచారణ జరిపి మరోసారి నీట్ పరీక్ష నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో పీ డీ ఎస్ యూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మహర్షి, సహాయ కార్యదర్శి కె. నాని, కోశాధికారి మహేంద్ర బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేంద్ర ప్రసాద్, రాష్ట్ర నాయకులు రాంబాబు,వినోద్, అఖండ, సత్యసాయి జిల్లా కార్యదర్శినిరంజన్,నగర కార్యదర్శి శంకర్, సాయి మొదలైనవారు పాల్గొన్నారు.

# అత్యున్నత ప్రమాణాలతో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి

పారిశుధ్యంపై సీనియర్ అధికారులతో కమిటీ

**తిరుమల సూర్య వాస్తవం:**
ప్రపంచవ్యాప్తంగా ప్రతి రోజు తిరుమల శ్రీవారి దర్శ నానికి విచ్చేసి వేలాదిమంది భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అత్యున్నత ప్రమాణాలతో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని అధికారులను టీటీడీ ఈవో శ్రీ జె.శ్యామలరావు ఆదేశించారు. తిరుమల గోకులం విశ్రాంతి భవనంలో సోమవారం టీటీడీ జేఈవోలు శ్రీమతి గౌతమి, శ్రీ వీరబ్రహ్మం, ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి ఈవో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, శానిటరీ మెటీరియల్స్, సిబ్బంది పనితీరు, యాంత్రీకరణ తదితర అనేక అంశాలపై ఆయన చర్చించారు.అంతకుముందు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పలు సమస్యలను ఈఓకు తెలియజేసారు.భక్తుల క్యూలు విస్తరించిన ప్రాంతంలో తగినంత మంది సిబ్బంది లేకపోవడం వల్ల పారిశుద్ధ్య పనితీరులో లోపం, సమయానికి శానిటరీ మెటీరియల్స్ ను ఏజెన్సీ లు సరిగ్గా సరఫరా చేయకపోవడం నాణ్యత లేని క్లీనింగ్ సామాన్ల సరఫరా చేయడం తదితర అంశాలను తెలిపారు. పలు సమస్యలను సావధానంగా విన్న ఈఓ, కాంట్రాక్టర్‌లను కఠినంగా హెచ్చరించాలని, నిబంధనల ప్రకారం సరిపడా సిబ్బంది, మెటీరియల్ సరఫరా చేసి తిరుమలలో పరిశుభ్రత చర్యలను మెరుగు పరిచేందుకు మూడు రోజుల సమయం ఇవ్వాలని జేఈఓలను ఆదే శించారు. మూడు రోజుల తర్వాత ఆకస్మికంగా తనిఖీలు చేసేందుకు సీనియర్ అధికారులతో కమిటీని ఏర్పాటు చేసి, తదుపరి చర్యలు తీసుకోవడానికి పారిశుద్ధ్యం పై సవివరమైన నివేదిక ఇవ్వాలని ఆయన జేఈవోలను ఆదేశిం చారు. తిరుమల కు ప్రపంచ ప్రసిద్ధ హైందవ ఆధ్యాత్మిక దివ్య క్షేత్రం గానే కాకుండా ప్రతిరోజు వేల మంది భక్తులు విచ్చేసినా పరిశుభ్రతకు కూడా ఎంతో ప్రాశస్త్యం ఉందన్నారు. తిరుమల, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోతే భక్తుల్లో సంస్థకు చెడ్డపేరు వస్తుందన్నారు.ఆరోగ్య విభాగం బలోపేతం చేయడానికి అవసరమైన అన్ని అవసరాలను యాజమాన్యం చూసుకుంటుందన్నారు. అయితే సిబ్బంది యావత్తు పరిసరాల పరిశుభ్రత విషయంలో ముఖ్యంగా యాత్రికుల రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో సమర్థ వంతంగా పనిచేయాలని,పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు. తిరుమలలో ప్రాంతాల వారీగా, షిఫ్టుల వారీగా అవసరమయ్యే కార్మికుల జాబితా, అంచనా వేసి, సిబ్బంది సమస్యల పరిష్కారానికి సమగ్ర నివేదిక సమర్పించాలని ఈఓ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఎఫ్ఏ అండ్ సిఏఓ శ్రీ బాలాజీ, ఎస్ఈ-2 శ్రీ జగదీశ్వర్ రెడ్డి, డిప్యూటీ ఈవో (హెల్త్) శ్రీ హరికృష్ణ, ఆరోగ్య అధికారి డాక్టర్ శ్రీదేవి, ఈఈ ఎఫ్ఎంఎస్ శ్రీ శ్రీనివాసరావు, ఆరోగ్య శాఖ శానిటరీ ఇన్‌స్పెక్టర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.